వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 03, జూన్ 2024
16 పేజీలు

# సీతారామ ప్రాజెక్టుతో మహబూబాబాద్ సస్యశ్యామలం అవుతుంది



16 పేజీలో

- ప్రాజెక్టు పురోగతిపై అధికారులతో సమీక్షించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి


**మహబూబాబాద్, ప్రభాతవార్త**

సీతారామ ప్రాజెక్టు పనులు త్వరితగతిన పూర్తి అయితే మహబూబాబాద్ జిల్లా సస్యశ్యామలం అవుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార

# బీఆర్ఎస్‌కు మరో షాక్

- జిల్లా పార్టీ ఆఫీస్‌కు అనుమతి లేదని నోటీసులు జారీ
- హనుమకొండ కార్యాలయం అనుమతి చూపించాలని ఆదేశాలు
- మూడు రోజులే చాన్స్..

2 లో..




**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :**

బీఆర్ఎస్‌కు మరో షాక్ తగిలింది. హనుమకొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలకార్యాలయానికి అనుమతి లేదంటూ వరంగల్ మునిసిపల్ అధికారులు నోటీసులు జారీ చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడికి నోటీసులు ఇచ్చారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం భవనానికి అనుమతులు లేదంటూ హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడికి కాజీపేట మునిసిపల్ సర్కిల్ కార్యాలయం నుంచి మునిసపల్ చట్టం-2019లోని సెక్షన్ 254 కింద లేఖను జూన్ 25వ తేదీన అందించారు. ఈ లేఖ అందిన మూడు రోజుల్లో అనుమతి పత్రాలు

# పరకాల ప్రగతిపై ఎమ్మెల్యే రేవూరి ఫోకస్

నిత్యం ప్రజలతోనే, క్యాంపు కార్యాలయంలో, స్వగృహంలో ప్రజాదర్బార్ పరిపాలనలో తనదైన ముద్ర వేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి



12 పేజీలో

**ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:**

తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టిన హస్తం పార్టీ ప్రజా పరిపాలనను అందిస్తామని ఎన్నికల ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజల సమస్యలు తెలుసుకొని ప్రజలకు చేరువ అవ్వడానికి సచివలయంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రజా దర్బార్‌పేరుతో ప్రజ సమస్యలను తెలుసుకుంటున్న విషయం తెలసిందే. అదే తరహాలో పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి పరకాల ప్రగతిపై దృష్టి సారించారు. నియోజకవర్గ అభివృద్ధే ద్యేయంగా ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ప్రజా దర్బార్ పేరుతో హన్మకొండ భవాని నగర్‌లోని తన స్వగృ హంలో, పరకాల ఎమ్మెల్యే . క్యాంపు కార్యాలయంలో నిత్యం కార్యకర్తలను కలుస్తూ గ్రామాల వారిగా సమస్యలు తెలుసుకుంటూ కార్యకర్తల వ్యక్తిగత సమస్యలను తెలుసుకుంటూ అధికారులతో ఫోన్‌ల ద్వారా మాట్లాడుతూ సమస్యలను పరిష్కరిస్తూ సంక్షేమం అభివృద్ధిపై ఎమ్మెల్యే రేవూరి దూకుడు పెంచారు. సామాన్య కార్యకర్తలతో సైతం ఇంటరాక్ట్ అవుతూ ప్రతి రోజు బిజీ బిజీగా ప్రజా సమస్యలను వింటూ పరకాల నియోజకవర్గంలో తనదైన ముద్ర వేస్తున్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలోనే సీనియర్ శాసన సభ్యులుగా పేరున్న రేవూరి ప్రకాష్‌రెడ్డి గతంలో నర్సంపేట

# జిల్లా పేరు మార్పు కొరకు ప్రజాభిప్రాయ సేకరణ షురూ..

- సమ్మక్క-సారలమ్మ ములుగు జిల్లాగా పేరు మార్చుటకు అభ్యంతాల స్వీకరణకు సిద్ధమైన అధికార యంత్రాంగం




2 లో..

**ములుగుక్రైం, ప్రభాతవార్త:**

రాష్ట్రష పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రసీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రతిపాదనల మేరకు సమ్మక్క-సారలమ్మ ములుగు జిల్లాగా, జిల్లా పేరు మార్చుటకు గ్రామ స్థాయిలో ప్రజల అభ్యంతరాల స్వీకరణకు నోటీస్‌ను సోమవారం విడుదల

# చిల్పూర్ మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన

వివరాలు 9 లో..

- మల్కాపూర్‌లో పీహెచ్‌సీ సందర్శన
- చిన్నపెండ్యాలలో అమ్మ ఆదర్శపాఠశాల పనుల పరిశీలన



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మంగళవారం చిల్పూర్ మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఈసందర్భంగా పదవ తరగతి విద్యార్థుల మేధాశక్తిని పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతుల

# హామీల అమలుకై ఎదురు చూపులు

**మొదటి పేజీ తరువాత**

**-రేషన్ కార్డులు,ఇతర పథకాలు**

**-రైతు భరోసాపై రైతుల ఆశలు**

**-నోటిఫికేషన్ల కోసం నిరుద్యోగులు**

*పరకాల-ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ప్రజలు గంపెడు ఆశలతో ఉన్నారు.ముఖ్యంగా ఆరు గ్యారెంటీలపై ప్రజలు ఎదురుచూస్తున్నారు.సీఎం రేవంత్ రెడ్డి పాలనపై దృష్టి పెట్టారు.పథనఆల అమలుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు.గత అసెంబ్లీ ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది.గత డిసెంబర్‌లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారాన్ని చేపట్టింది.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మొదట ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ప్రారంభించింది.అలాగే ఆరోగ్య శ్రీ కింద చికిత్సకు రూ.10లక్షలకు పెంచింది.దాంతో రూ.500కే గ్యాస్, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు అమలు చేసింది.అయితే రూ.500లకే గ్యాస్,200 యూనిట్ల లోపు కరెంటు అర్హులందరికీ అందలేదు.వీటి అమలు మొదట్లోనే ఎన్నికల కోడ్ రావడంతో ఇవి పూర్తిస్థాయిలో అమలు కాలేదు.గ్రామాల్లో కొందరికి మాత్రమే అమలు అయ్యాయి.చాలా మందికి మంజూరు కాలేదు. దాంతో వీటికోసం ప్రస్తుతం అర్హులందరూ ఎదురు చూస్తున్నారు.తమకు కూడా కచ్చితంగా రూ.500లకే గ్యాస్, ఉచిత కరెంటు అమలు చేయాలని కోరుతున్నారు.ఇవి ఇలా ఉంటే ఆరు గ్యారంటీల్లో ముఖ్యమైనది మహిళలకు నెలకు రూ.2500 ఇవ్వడం, 18ఏండ్లు నిండిన మహిళలకు రూ.2500 ఇస్తామని కాంగ్రెస్ చెప్పింది.ఈ పథకం అమలు కోసం కూడా మహిళలు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

**కొత్త రేషన్ కార్డులు...**

కాంగ్రెస్ ప్రధానంగా ఎన్నికల్లో చెప్పిన విషయం కొత్త రేషన్ కార్డుల హామీ.గత బీఆర్ఎస్ పదేండ్లలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయలేదు.దాంతో ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన రేషన్ కార్డులే ఇప్పటికి ఉన్నాయి.దీనివల్ల చాలామంది ఇబ్బందులు పడుతున్నారు.కొత్తగా పెండ్లి చేసుకున్న వారి కష్టాలు వర్ణణతీతం.ప్రభుత్వం ఏ పథకం అమలు చేసిన రేషన్ కార్డునే ప్రమాణికంగా తీసుకుంటుంది.దాంతో కొత్త రేషన్ కార్డులు లేకపోవడంతో చాలామంది అర్హులు పథకాలకు దూరం అవుతున్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో ఆ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది.ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అయినా కొత్తరేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని అబ్దిదారులు కోరుతున్నారు.రేషన్ కార్డులు ఇచ్చిన తరువాతే అన్ని పథకాలు అమలు చేస్తే లబ్దిదారులకు మేలు జరుగుతుందని భావిస్తున్నారు.

**పింఛన్లు పెంపు...**

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ పింఛన్లు డబుల్ చేస్తామని హామీ ఇచ్చింది. ప్రస్తుతం వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులకు రూ.2వేలు పింఛన్ వస్తోంది.వికలాంగులకు రూ.4వేల పింఛన్ వస్తోంది. వీటిని రెట్టింపు చేస్తామని కాంగ్రెస్ చెప్పింది.అయితే ఈ ఆరు నెలల్లో పాత పింఛన్లే ఇచ్చారు.ఇప్పుడు అయినా పింఛన్లు పెంచుతారనే ఆశతో లబ్దిదారులు ఉన్నారు.

**నిరుద్యోగుల ఎదురుచూపులు...**

గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు తీవ్ర నిరాశకు గురి చేసింది.స్వరాష్ట్రంలో తము ఉద్యోగాలు దక్కుతాయని భావించిన వారి ఆశలు నెరవేరలేదు.దాంతో బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల్లో తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకుంది.గత ఎన్నికల్లో నిరుద్యోగులు బిఆర్ఎస్‌ను పటు బట్టి మరీ ఓడించారు.నిరుద్యోగులు ఏకమై కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. ఇప్పుడు ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఎంతో ఆశతో ఉన్నారు.కాంగ్రెసన జేబ్ క్యాలెండర్ విడుదల చేయాలని కోరుతున్నారు.ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూపు-1, డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేసింది.వీటి ప్రక్రియ కొనసాగుతోంది.వీటితో పాటు ఇతర శాఖల్లో ఖాళీగా ఉన్న భర్తీలను సైతం పూర్తిగా భర్తీ చేయాలని నిరుద్యోగులు కోరుతున్నారు.

**రైతుకు భరోసా..**

రాష్ట్ర పురోగతిలో ప్రధానమైన రంగం వ్యవసాయ.రైతును రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాల్సిన అవసరం ఉంది.గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు కింద ఎకరాలకు రూ.5వేల చొప్పున ఏడాదికి రెండు సార్లు రూ.10వేలు ఇచ్చింది.అయితే కొన్ని కారణాల వల్ల గత యాసంగికి రైతుబంధునే ఇచ్చింది.ప్రస్తుత ఖరీఫ్‌కు మాత్రం రైతు భరోసా ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.గత ప్రభుత్వం ఎన్ని ఎకరాలు భూమి ఉన్నా రైతు బంధు ఇచ్చింది.కాంగ్రెస్ ప్రభుత్వం కటాఫ్ పెట్టాలని భావిస్తోంది. వెంటనే కటాఫ్ నిర్ణయించి రైతులకు భరోసా డబ్బులు ఇవ్వాల్సిన అవసరం ఉంది.అలాగే కౌలు రైతులకు కూడా రైతు భరోసా ఇవ్వాలని కోరుతున్నారు. దీనికి తోడు రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని సీఎం ప్రకటించారు. దీనికి ఆగస్టు15 గడువు పెట్టారు.దీని విధివిధాలపై కూడా రైతులు ఎదురు చూస్తున్నారు.అలాగే విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా చూడా లని, పంటలకు భీమా సౌకర్యం,పంటలకు బోనస్ కూడా అమలు చేయాల్సి ఉంది.అలాగే రైతు భీమా కూడా అమలు చేయాల్సి ఉంది.ఇలా రాష్ట్ర ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజలు ఎన్నో ఆశలతో ఉన్నారు.ఎన్నికల వ్యవహారం ముగిసిన నేపథ్యంలో సక్షేమ పథకాలు,గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# మంత్రికి ఘనస్వాగతం పలికిన ఎమ్మెల్యే రామచంద్రునాయక్


*మరిపెడ,జూలై2,ప్రభాతవార్త*



రాష్ట్ర గృహనిర్మాణ, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సీతారామ ప్రాజెక్టును సందర్శించడానికి వెళ్తున్న క్రమంలో మంగళవారం మరిపెడకు వచ్చిన సందర్భంగా ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ మంత్రిని శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 15లోగా రైతులకు ఏకకాలంలో రైతు రుణమాఫి చేస్తా మన్నారు. ప్రతి కార్యకర్తను కంటికిరెప్పలా చూసుకుంటామన్నారు. టిఆర్ఎస్ పాలనలో కేసిఆర్ నిరుద్యోగులను, రైతులను, పేదవారిని మోసం చేశారన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి సామాన్యుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంటికొమ్ము యుగందర్‌రెడ్డి, కాలం రవీందర్‌రెడ్డి, అంబరీష, తాజుద్దీన్, అజీజ్, అఫ్జల్, గంగయ్య, ఐలమల్లు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు మరో షాక్

**మొదటి పేజీ తరువాత**



GREATER WARANGAL MUNICIPAL CORPORATION
KAZIPET CIRCLE - II

NOTICE U/s 254 OF TELANGANA MUNICIPALITIES ACT 2019

Dy. Commissioner
Kazipet Circle II
Greater Warangal Municipal Corporation

To
The President

పత్రాలు అందజేయాలని నోటీసుల్లో కోరారు. కాగా, ఇదే విషయం గతంలో రెండు పర్యాయాలు కార్పొరేషన్ అధికారులు నోటీసులు జారీ చేసేందుకు ప్రయత్నించినప్పటికీ బీఆర్ఎస్ నాయకులు తీసుకునేందుకు నిరాకరించినట్లు సమాచారం. అధికార పార్టీ ఎమ్మెల్యే తీవ్ర ఒత్తిడి నేపథ్యంలో కార్పొరేషన్ అధికారులు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని తాజాగా నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఈ నోటీసుల సంగతి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అధికారులు కేవలం మూడు రోజులు మాత్రమే గడువు ఇచ్చారు కానీ, నోటీసులు ఇచ్చి వారం పూర్తయింది. ఈ నోటీసులపై బీఆర్ఎస్ ఏ విధంగా స్పందిస్తుందో చూడాల్సి ఉంది. అలాగే మునిసిపల్ అధికారులు ఏ నిర్ణయం తీసుకుంటారన్నది రాష్ట్ర రాజకీయల్లో చర్చనీయాంశంగా మారింది.

# జిల్లా పేరు మార్పు కొరకు ప్రజాభిప్రాయ సేకరణ షురూ

**మొదటి పేజీ తరువాత**

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రతిపాదనల మేరకు సమ్మక్క-సారలమ్మ ములుగు జిల్లాగా, జిల్లా పేరు మార్చుటకు గ్రామ స్థాయిలో ప్రజల అభ్యంతరాల స్వీకరణకు నోటీస్‌ను సోమవారం విడుదల చేయడం



జరిగింది. జిల్లా పేరును సమ్మక్క-సారలమ్మ ములుగు జిల్లాగా మారుస్తూ పబ్లిక్ నోటీస్ జారీ చేయడం జరిగిందని, జిల్లా పేరు మార్చడంపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే బుధవారం గ్రామాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసే గ్రామ సభల ద్వారా తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ బాషలో లిఖితపూర్వకంగా తెలియజేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఐటీడీఏ



ఏటూరునాగారం పిఓ ఆదేశానుసారం మంగళవారం మంగపేట మండలం, అఖినేపల్లి మల్లారం గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పెసా గ్రామసభ నిర్వహించారు. ఈ పెసా గ్రామసభలో పెసా గ్రామసభ అఖినేపల్లిమల్లారం ఏకగ్రీవంగా ఆమోందించి, తీర్మానించనైనది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ములుగు జిల్లాకు ఆదివాసీల ఆరాధ్యదైవాలు అయిన సమ్మక్క-సారాలమ్మ ములుగు జిల్లాగా నామకరణం చేయడాన్ని హర్షిస్తూ, తమకు ఎటువంటి అభ్యంతరం లేదని అఖినేపల్లిమల్లారం పెసా గ్రామసభ ఏకగ్రీవంగా ఆమోదించి, తీర్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎం.అమని, పెసా ఉపాధ్యక్షులు లక్కి వెంకన్న, పెసా కార్యదర్శి డబ్బుల లింగమూర్తి, ములుగు జిల్లా పెసా అధ్యక్షులు డబ్బుల ముత్యాలరావు, గ్రామ కులపెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య వర్ధంతి సభకు భారీగా తరలిరండి

**- మండల అధ్యక్షులు ఏనుగుల శ్రీనివాస్**

*చందుర్తి, ప్రభాతవార్త.*

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి వేడుకల సందర్భంగా మంగళవారం ఛలో సిరిసిల్ల పోస్టర్‌ను చందుర్తి కురుమ సంఘం మండల అధ్యక్షులు ఏనుగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జులై 4న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని వాసవి కల్యాణ మండపంలో కురుమ సంఘంఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, కావునా అధిక సంఖ్యలో కురుమ, యాదవ, బడుగు, బలహీన వర్గాలు తరలి రావాలని అన్నారు. అలనాడు నైజాం నిరంకుశత్వ పాలనకు, పెత్తందారులు, జరిగిందారులు, జగిందార్ల దోపిడీకి వ్యతిరేకంగా దున్నే వాడికే భూమి అంటూ సాగిన ఉద్యమంలో తుపాకీ తూటాలకు బలి అయిన బహుజన బిడ్డ దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలను మండలంలో నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వెళ్లి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఏనుగుల కనకయ్య, మాజీ సెస్ డైరెక్టర్ జడల శ్రీనివాస్ యాదవ్, బత్తుల కమలాకర్, తిప్పని శ్రీనివాస్, టిజెఎస్ జిల్లా అధ్యక్షులు బొజ్జ కనకయ్య, మ్యాకల పరశురాం, ఏనుగుల కృష్ణ, మార్త గంగాధర్, రవీందర్ రెడ్డి తదితరులున్నారు.



# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో బిఆర్ఎస్ వేములవాడ ఇన్‌ఛార్జి ప్రత్యేక పూజలు

*వేములవాడ, ప్రభాతవార్త.*

వేములవాడ పట్టణ గౌడ కులస్తుల ఆధ్వర్యంలో జరుగుతున్న బోనాల సందర్భంగా వేములవాడ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మినరసింహ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేములవాడ నియోజక వర్గ ప్రజలను చల్లంగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జోగిని శంకర్, గోలి మహేష్, సిరిగిరి రామచందర్, సీనియర్ నాయకులు కొండ కనుకయ్య, ముద్రకోల వెంకటేశం, నేరెళ్ల శ్రీధర్‌గౌడ్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, గజ్జెల రమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పొన్నం శ్రీధర్ గౌడ్, సుంకపాక రాజు, మైలారం రాము, సందీప్, రాకేష్ తదితరులున్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలి

*గూడూరు, జూలై 2, ప్రభాతవార్త*

ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి కళావతిబాయి కోరారు. మండలంలోని తీగలవేణి పిహెచ్‌సిని మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా అన్ని జాతీయ వైద్య కార్యక్రమాలకు చెందిన రికార్డులను పరిశీలించారు. పిహెచ్‌సిలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో సిబ్బందికి పలు సూచనలు చేసారు. పిహెచ్‌సిలలో సాధారణ ప్రసవాలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఆశ డే ను పురస్కరించుకొని పిహెచ్‌సి పరిధిలోని ఆశ వర్కర్లకు డిఎంహెచ్‌ఓ శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో వైద్యాధికారి రాంబాబు, డిపిహెచ్ఎన్ మంగమ్మ, నర్సింగ్



ఆఫీసర్ ఉదయశ్రీలతో పాటు సూపర్‌వైజర్లు, హెచ్ఎలు, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

గూడూరు వార్త
గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

# అభ్యసన సామర్థ్యాల ఆధారంగా బోధన చేయాలి

*గూడూరు, జూలై 2, ప్రభాతవార్త*

ఈ విద్యా సంవత్సరంలో ఎస్ఎస్‌సిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల ఆధారంగా వారిని గ్రూపులుగా చేసి బోదన చేయాలని, ఎ గ్రూపులోని విద్యార్థులు మిగతా గ్రూపులు విద్యార్థులకు సహాయకారులుగా ఉండేలా చూడాలని జిల్లా విద్యాధికారి రామారావు కోరారు. గూడూరులోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులను సమావేశ పరచి పలు సూచనలు చేసారు. ఈ విద్యా సంవత్సరం ఎస్ఎస్‌సిలో



కనీసం ఐదుగురు విద్యార్థులు 10 జిపిఎ సాధించే విధంగా కృషి చేయాలన్నారు. గత విద్యా సంవత్సరంలో ఈ పాఠశాల నుండి ఎస్ఎస్‌సిలో నూరు శాతం ఫలితాలు సాధించినందుకు డిఇఓ ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో గత విద్యా సంవత్సరంలో 9వ తరగతి విద్యార్థుల ఎస్ఎ2 పేపర్లను పరస్పరం మార్చుకొని రివాల్యువేషన్ చేయించి విద్యార్థుల అభ్యసన స్థాయిలో గల లోపాలను గుర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో హెచ్ఎం సదాశివ, ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

## వర్థంతి సదస్సును జయప్రదం చేయాలి

*గూడూరు, జూలై 2, ప్రభాతవార్త*



ఖమ్మంలో ఈనెల 4న జరిగే తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దిడ్డి కొమురయ్య వర్థంతి సదస్సును జయప్రదం చేయాలని ఎఐకెఎంఎస్ జిల్లా నాయకుడు గజ్జి లింగన్న కోరారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని బొద్దుగొండ గ్రామంలో వర్థంతి సభల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. వర్థంతి సదస్సుకు పెద్దెత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధనసరి రమేష్, రియాజ్, ఫరీద్, శంకర్, లక్ష్మయ్య, రామారావు, వీరస్వామి, నర్సింహరావు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని అప్పరాజుపల్లి శివారు ఆగబోయిన రామన్నగూడెంలో పెనక భరత్ ఆధ్వర్యంలో దిడ్డి కొమురయ్య వర్థంతి సదస్సు వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీల రెండు సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమ్మయ్య, వెంకన్న, లక్ష్మయ్య, కవిత, రజిత, శ్రీను పాల్గొన్నారు.

## అవమాన భారంతో ఆత్మహత్య

*గూడూరు, జూలై 2, ప్రభాతవార్త*



మండలంలోని రాంసింగ్‌తండా శివారు నల్లబోడుతండాకు చెందిన జర్పుల సోమ (38) అనే వ్యక్తి అవమానభారంతో పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం జరిగింది. అప్పులు ఇచ్చిన వ్యక్తులు వేధింపులకు గురి చేసి దాడికి పాల్పడ్డ నేపథ్యంలో మనస్తాపానికి గురైన సోమ ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. మండలంలోని సురేష్‌నగర్ ప్రాంతంలో సోమవారం తన డోజర్ యంత్రంతో పనులు చేసుకుంటున్న సోమ వద్దకు వెళ్లిన వ్యక్తులు తమ బాకీ తీర్చాలంటూ గొడవ పడి డోజర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. దీంతో అవమానానికి గురైన సోమ అదే రాత్రి ఇంటికి తిరిగవస్తూ మచ్చర్ల సమీపంలోని మట్టెవాడ క్రాస్‌రోడ్డు వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. సోమ మృతదేహాన్ని మంగళవారం ఉదయం గుర్తించిన ఆ ప్రాంతవాసులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి వెళ్లి విచారణ జరిపారు. తీసుకున్న అప్పును తీర్చాలంటూ సోమను దుర్భాషలాడి, చేయి చేసుకున్న క్రమంలో ఆయన ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ సిహెచ్ నగేష్ తెలిపారు. మృతుడి భార్య సరోజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమపై దాడికి పాల్పడిన భూక్య శ్రీనివాస్, భూక్య బాసు, చింపావత్ రమేష్, దారావత్ సంతోష్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇదిలా ఉండగా సోమ ఆత్మహత్యకు కారకులైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, ఆయన కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మృతుడి సంబంధీకులు మంగళవారం గూడూరు బస్టాండ్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించుకున్నారు.

## రోడ్డు ప్రమాద బాధితునికి సాయం

*గూడూరు, జూలై 2, ప్రభాతవార్త*



ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన డొనికెల ఐలయ్యకు ఆ గ్రామానికి చెందిన నేత్ర యూత్ ఆధ్వర్యంలో ఆర్థికసాయమందించారు. ఈమేరకు మంగళవారం బాధితుని ఇంటికి వెళ్లిన యూత్ సభ్యులు ఆయనను పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయమందించారు. త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. నేత్ర యూత్ ప్రతినిధులు బుడిగె సతీష్, మేరుగు మధు, పూనెం యాకయ్య, భూపతి శ్రీను, బత్తుల రామన్న, జున్నూరి వెంకన్న, రమేష్, అలీ, మహేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

*కేసముద్రం, జూలై 2, ప్రభాతవార్త*



ఇటీవల రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న మండలంలోని కిష్టాపురం ప్రాంతానికి చెందిన కొంగర సునిల్ కుటుంబ సభ్యులను సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యస్థాపక అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ పరామర్శించారు. ఈమేరకు మంగళవారం సునిల్ ఇంటికి వెళ్లిన సమ్మయ్యగౌడ్ అతని కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా క్వింటా బియ్యం అందజేసారు. ఆయన వెంట ఫౌండేషన్ ప్రతినిధులు సామల నర్సయ్య, గండి వీరేందర్, కొండేటి కళాధర్, అరుణ, సుభద్ర, అనిత, ఉమ, కవిత, జమున, సుజాత, విజయ, కవిత, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## విఓఎల సంఘం అధ్యక్షుడుగా నెహ్రూనాయక్

*కేసముద్రం, జూలై 2, ప్రభాతవార్త*





మండల ఐకెపి విఓఎల సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు మంగళవారం నిర్వహించారు. సంఘం అధ్యక్షుడిగా నెహ్రూనాయక్, ప్రధాన కార్యదర్శిగా రేసు రాధ, ఉపాధ్యక్షురాలుగా బానోతు రమేష్‌నాయక్, సహాయ కార్యదర్శులుగా సునీత, నాలం వెంకటేశ్వర్లు, ఎడ్లరవి, లావణ్య, సుహాసిని, కోషాధికారిగా డొడ్డ అనసూయ, ముఖ్య సలహాదారుగా వత్సాల సాంబయ్యను ఎన్నుకున్నట్లు సంఘ సభ్యులు ప్రకటించారు. నూతన కార్యవర్గం మాట్లాడుతూ ప్రభుత్వానికి, పొదుపు సంఘాలకు మధ్య వారధులుగా అనేక విధులు నిర్వహిస్తూ ప్రతి ప్రభుత్వ పథకాన్ని గ్రామస్థాయిలో మహిళా సంఘాలకు చేరవేయడంలో కృషి చేస్తున్న విఓఎలు చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారని, ఎన్నికల ముందు ప్రభుత్వం విఓఎలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేసారు.

## నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్మన్

*పరకాల, జులై 2, ప్రభాతవార్త*

పరకాల మున్సిపల్ 20వ వార్డుకు చెందిన రేవెల్లి ఉప్పలయ్య మృతిచెందగా విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ పార్థివ దేహానికి పూలమాల సమర్పించి ఘన నివాళి అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి సంతాపం తెలియజేశారు.ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు.అనంతరం కుటుంబ సభ్యులను కలిసి మనోధైర్యం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్ల చిన్ని, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఒంటేరు శ్రావణ్, నాయకులు రేండ్ల సంపత్, సిరిగిరి మల్లేష్, వస్తంరమేష్, మౌటం చందు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎల్లవేళలా అండదండగా ఉంటుంది

**-పిఏసిఎస్ చైర్మన్ తోటపల్లి ప్రశాంత్ రెడ్డి**

*కాటారం, జూలై 2, ప్రభాతవార్త*

రైతులకు ఎల్లవేళలా అండదండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని అందులో భాగంగా రైతు భరోసా కార్యక్రమం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక మంథని శాసనసభ్యులు, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు నేతృత్వంలో రైతన్నకి, అన్నదాతకు అన్ని విధాల ఆదుకుంటామని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు తోటపల్లి ప్రశాంత్ రెడ్డి విస్పష్టంగా పేర్కొన్నారు. మంగళవారం కాటారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశంలో ఆయన అధ్యక్షతన



జరిగిన సమావేశంలో రైతన్నకి దిశా నిర్దేశం చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాదేవపూర్ సహకార శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు సంఘ అధ్యక్షులు తోటపల్లి ప్రశాంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రైతు భరోసా సలహాలు సూచనలు పై ప్రత్యేక సర్వ సభ్య సమావేశం రైతులు పాల్గొని రైతు భరోసా పై పలు సూచనలు అభిప్రాయాలు తెలియజేసి సమావేశాన్ని విజయవంతం చేశారు. ఎంపీపీ పంతకాని సమ్మయ్య, వైస్ చైర్మన్ దబ్బేట స్వామి, ఏడిఏ మరియు ఏవో రామకృష్ణ, డైరెక్టర్స్ చీమల సత్యం, ఐలి రాజబాబు, జక్కుల అజయ్ కుమార్, బాసాని హిమాకర్, బండి రమేష్, దండ్రు రాజయ్య, ఐత కృష్ణవేణి మరియు రైతులు ప్రభాకర్, రమేష్, రాజయ్య, రాజు, వెంకన్న, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ప్రత్యేక సర్వసభ్య సమావేశం

**-తాడిచర్ల పిఏసిఎస్ ఆధ్వర్యంలో పాల్గొననున్న**

**జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ భాస్కర్**

*మల్హర్‌రావు, జూలై 2, ప్రభాతవార్త*




మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం-తాడిచర్ల ఆధ్వర్యంలో నేడు (బుధవారం) కొయ్యూరు రైతు వేదికలలో రాష్ట్ర ప్రభుత్వ పథకమైన రైతు భరోసాపై రైతుల అభిప్రాయాలు, సూచనలు, సలహాల సేకరణ నిమిత్తం ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని సొసైటీ సీఈవో సంతోష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ భాస్కర్ పాల్గొంటారని ఇట్టి కార్యక్రమంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని తమ అమూల్యమైన అభిప్రాయాలు తెలియజేయగలరని సీఈవో తెలిపారు.

## పేరుకే సెంట్రల్ లైటింగ్

**-ఆలసత్వంతో మున్సిపాలిటీ అధికారులు**

**-జిల్లా కేంద్రంలో చీకటి రోడ్లు**

*భూపాలపల్లి రూరల్, జూలై 2, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో చెల్పూర్ నుండి భూపాలపల్లి హనుమాన్ టెంపుల్ వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం ఉంది. ఏమైందో కానీ గత కొంతకాలంగా సెంట్రల్ లైటింగ్‌ను పట్టించుకునే నాథుడే లేదని జిల్లా వాసులు పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు మరియు మున్సిపాలిటీ అధికారులు పట్టించుకొని జిల్లా కేంద్రంలో చీకటి మబ్బులు పోవాలని సెంట్రల్ లైటింగ్ వెలిగేలా చూడాలని వ్యాపారస్తులు ప్రజలు కోరుకుంటున్నారు.

## చెన్నారావుపేటలో కూరగాయల వ్యాపారి మృతి

*చెన్నారావుపేట, జూలై 2, ప్రభాతవార్త*



ప్రమాదవశాత్తు కూరగాయల వ్యాపారి మృతి చెందిన సంఘటన మండల కేంద్రం చనగపిట్టలో మంగళవారం ఉదయం నెలకొంది. గ్రామానికి చెందిన శివకుమార్(28) అనే యువకుడు తన తల్లితో కలిసి ప్రధాన రహదారి చెంతనే కూరగాయల వ్యాపారం చేస్తుంటాడని తెలిపారు. కూరగాయల దుకాణం మూసాక స్థానిక శివాలయం ముందు ప్రధాన రహదారి డివైడర్‌పై పడుకున్నారన్నారు. ప్రమాదవశాత్తు నీటిలో పడి చనిపోయాడు అన్నారు. కాగా అతడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారన్నారు.

## పిఏసిఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక సర్వసభ్య సమావేశం

**-చైర్మన్ సోమ శాంత కుమార్**

**-పాల్గొన్న ఏడిఏ శ్రీనివాస రాజు**

*మహాముత్తారం, జూలై 2, ప్రభాతవార్త*



మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాముత్తారంలో చైర్మన్ సోమ శాంత కుమార్ ఆధ్వర్యంలో రైతు భరోసా స్కీం పై సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో చైర్మన్‌తో పాటు సంఘం యొక్క డైరెక్టర్లు, మండలానికి సంబంధించిన రైతులు పాల్గొని రైతు భరోసా స్కీం పై వారి వారి అభిప్రాయాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడిఏ శ్రీనివాస రాజు, అసిస్టెంట్ రిజిస్టర్ రాధిక, మండల ఏవో సతీష్, ఏఈవోలు శివకృష్ణ, పుష్పలత, అస్మా, సీఈవో మార్క శ్రీధర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గుడుంబా తయారి సామాగ్రి సీజ్

*ఖానాపురం, జూలై 2, ప్రభాతవార్త*

మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో కొంత మంది వ్యక్తులు అక్రమంగా నిల్వ చేసిన గుడుంబా తయారి సామాగ్రిని ఎక్సైజ్ పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ధర్మారావుపేట గ్రామంలో కొందరు వ్యక్తులు అక్రమంగా నల్లబెల్లం, పటికను నిల్వ ఉంచి చుట్టు పక్కల గ్రామాల్లో నాటుసారా తయారీ దారులకు విక్రయిస్తున్నారు. అనే ఖచ్చితమైన సమాచారం మేరకు నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది దాడులు నిర్వహించగా ఒక ఇంట్లో దాచిన 26 బస్తాల నల్లబెల్లం (1300 కేజీలు) 100 కేజీల పట్టికను స్వాధీనం చేసుకొని గూడురు మండలం లైన్‌తండాకు చెందిన భూక్య నామా, భూక్య రమేష్‌పై కేసు నమోదు చేయడం జరిగింది. ఈ దాడులలో ఎక్సైజ్ సిఐ నరేష్‌రెడ్డి, ఎస్ఐలు రాజన్న, శార్వాణి, సిబ్బంది లింగేశ్వరవాజిద్, సురేందర్, రామ్మూర్తి, స్వర్ణలత, లోకేష్, నాగరాజు, వినోద్‌లు పాల్గొన్నారు.






**కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం**

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

**-కలెక్టర్ ని కోరిన అన్నారం ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య**

*కాళేశ్వరం (మహాదేవపూర్), జూలై 2, ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండల కేంద్రంలో పర్యటనలో భాగంగా సామాజిక ఆరోగ్యకేంద్రానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను డీసీసీ ఉపాధ్యక్షులు అన్నారం ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య కలిసి వర్షాకాలంలో సీజన్ వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది కాబట్టి డాక్టర్ల కొరతలేకుండా చూడాలని ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని, హాస్పిటల్ లో కరెంట్ పోయినపుడు డయాలసిస్ పేషెంట్లు తీవ్ర ఇబ్బందిపడుతున్నారని జనరేటర్ ఏర్పాటు చేయించాలని దుర్గయ్య కలెక్టర్ ను కోరారు.

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్

*భూపాలపల్లి రూరల్, జూలై 2, ప్రభాతవార్త*




జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక రవి నారాయణ రెడ్డి భవన్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ మాట్లాడుతూ...జూలై 4వ తేదిన కేజీటు పీజీ విద్యాసంస్థల బందు నిర్వహిస్తున్నట్లు దీని విజయవంతం చేయాలని కోరారు. నీట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని పిఎస్‌డి అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసరి నెట్ స్కోర్ విధానాన్ని వెనుకకు తీసుకోవాలని పలు యూనివర్సిటీలో విద్యార్థి సంఘాల నేతలపై అక్రమ కేసులు, అణచివేత చర్యలను ఆపేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షలను రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దిలిప్ అరవింద్ విష్ణు రక్షిత రాధిక తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు చొరవతో తీరిన నీటి అవస్థలు

*మల్హార్‌రావు, జూలై 2, ప్రభాతవార్త*



మండలం లోని రుద్రారం గ్రామ పంచాయతీ పరిధిలో గల బుడగ జంగాల కాలనీలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చొరవతో నూతనంగా బోరు మోటర్ ఏర్పాటు చేస్తున్నట్లు మండల వైస్ ఎంపీపీ బడిదల స్వరూప రాజయ్య తెలిపారు. కొన్ని రోజులుగా నీటి సమస్యతో సతమతమవుతున్న కాలనీ వాసులకు నీటి కష్టాలు తీరని ఉన్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బడితల రాజయ్య, మాజీ వార్డ్ మెంబర్ బుచ్చయ్యా, గ్రామశాఖ ఇన్చార్జి అధ్యక్షుడు చంద్రగిరి సంపత్, యూత్ అధ్యక్షుడు నాస్పూరి తిరుపతి, వేముల చంద్రమోహన్, దుద్దిల్ల సత్యం, బొంతల రమేష్, కొమ్మెరా రమేష్, తుర్పటి రజినీకాంత్, కళ్లెం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




# అడ్డగోలుగా తుక్కు దుకాణాలు

**-ఎక్కడ పడితే అక్కడ ఏర్పాటు**

*పరకాల-ప్రభాతవార్త:*

కావేడీ అక్రమాలకు అనర్థం అన్నట్లుగా తుక్కు దుకాణాలు కూడా వాటి వరుసలో చేరాయి. రూ. లక్షల్లో వ్యాపారం చేసే దుకాణాలకు ప్రభుత్వపరంగా ఎటువంటి అనుమతులు ఉండవు. వారు ప్రభుత్వానికి పైసా కూడా పన్ను చెల్లించారు. ఈ కారణంగా అధికారులు సైతం వాటివైపు కన్నెత్తి చూడటం లేదు. ఫలితంగా ప్రభుత్వ ఆదాయానికి ఏటా లక్షల్లో గండి పడుతోంది. పట్టణ, మండల కేంద్రాలలో ఇవి పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. వాటిల్లో జరిగే దంతా శూన్య దందా అని తెలిసినా ఎవరూ పట్టించుకోవడం లేదు. పరకాల పట్టణంతో పాటు మండల కేంద్రాలు, గ్రామాల్లో సైతం తుక్కు దుకాణాలను దర్జాగా కొనసాగిస్తున్నారు. డివిజన్ పరిధిలో 30కు పైగా తుక్కు దుకాణాలు ఉన్నాయి. వీటికి సాధారణ దుకాణాల తరహాలోనే లైసెన్స్ లు పొందుతున్నారే తప్ప జీఎస్టీ(జనరల్, వస్తు సేవల పన్ను) శాఖ నుంచి అనుమతులు తీసుకోవడం లేదు. ఈ వ్యాపారం జీఎస్టీ పరిధిలో లేకపోవడంతో ఇష్టారాజ్యంగా మారుతోంది. అధికారుల దృష్టి లేకపోవడంతో చోరీ చేసిన వాహనాలు కొన్ని ఇనుప పరికరాలను సైతం జనావాసాల మధ్య ఏర్పాటు చేసిన తుక్కు దుకాణం. తుక్కుగా మార్చి విక్రయిస్తున్నారు.



స్థానిక సంస్థల అనుమతులు తప్పనిసరి.....

తుక్కు దుకాణం ఏర్పాటుకు తొలుత పురపాలిక పంచాయతీ, అగ్నిమాపక శాఖల అనుమతులు తప్పనిసరి. అయినా ఎవరూ తీసుకోవడం లేదు. ప్రారంభంలో కొందరు వృత్తి, వ్యాపారం లైసెన్స్ తీసుకుని దుకాణాలు ఏర్పాటు చేశారు. వాటిని ప్రధాన రహదారుల, విద్యాసంస్థలు, ఆస్పత్రుల చెంతన ఏర్పాటు చేసేందుకు అనుమతులు లేవు జనావాసాలకు దూరంగా ఏర్పాటు చేయాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా జనావాసాల్లోనే ఏర్పాటు చేస్తున్నారు. అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన ఏర్పాట్లు ఉండాలి, అవసరమైన మేర నీరు, ఇసుక, మంటలార్పే పరికరాలు అందుబాటులో ఉంచుకోవాల్సి ఉండగా వ్యాపారులు వాటిని పట్టించుకోవడం లేదు. తుక్కు దుకాణాల్లో ఎక్కువగా ప్లాస్టిక్, గాజు, రాగి, ఇనుప వస్తువులు, అట్టలు సేకరించి చిన్న చిన్న ముక్కలుగా చేసి బస్తాల్లో నింపి వాహనాల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తుంటారు. వారు సేకరించే వాటిల్లో ఎక్కువ భాగం అగ్ని ప్రమాదాలకు కారణమయ్యేవే ఉండడం గమనార్హం. పరకాల ప్రాంతంలో జరిగిన పలు రాగి, ఇనుప వస్తువుల చోరీల్లో పట్టుబడ్డ నిందితులను పోలీసులు విచారించగా వారు చేసిన వాటిని తుక్కు దుకాణాల్లో విక్రయించినట్లు తేలడంతో వారినుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్న ఘటనలు ఎన్నో ఉన్నాయి. ఈ వ్యాపారంలో వినియోగంలోకి రానివి, చెడిపోయిన వస్తువులను మాత్రమే కొనుగోలు చేయాల్సి ఉంటుంటుంది. పలు స్క్రాప్ దుకాణాల్లో ఏకంగా చోరీకి పాల్పడిన వస్తువులను తక్కువ ధరకే కొనుగోలు చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. అతి తక్కువ ధరకు చోరీకి పాల్పడిన వస్తువులను కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు విక్రయించి లాభాలు గడిస్తున్నారు. పట్టణం, మండలంలో స్క్రామ్ అహరించిన వారి వద్ద నుంచి కొనుగోలు చేసిన తర్వాత లారీల్లో తూకం వేసి నేరుగా హైదరాబాద్ కు తరలిస్తున్నారు. ఈ లారీ లోడ్ చేస్తున్న సమయంలోనే చోరీ చేసిన వస్తువులు కూడా తరలిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ విషయంలో అధికారులు గట్టి నిఘా పెట్టి వీరి అక్రమ వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

## షెడ్యూల్ ప్రకారం అన్ని గ్రామాల్లో వనమహోత్సవం చేపట్టాలి

*పర్వతగిరి, జూలై 2, (ప్రభాతవార్త)*



షెడ్యూల్ ప్రకారం అన్ని గ్రామాల్లో వన మహోత్సవం కార్యక్రమం చేపట్టాలని పర్వతగిరి ఎంపిడివో అన్నారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో వనమహోత్సవం కార్యక్రమం మీద పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిసెంటట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఐకేపీ సీసీలు, ఐకేపీ వీవోఏలతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం అన్ని గ్రామాల్లో వనమహోత్సవం కార్యక్రమం చేపట్టాలని, ప్రతి గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో కనీసం 1000 సీడ్ బాల్స్ తయారు చేసి మెగా ప్లాంటేషన్ 5వ తేదిన ప్రతి గ్రామంలో ఖాళీ ప్రదేశాల్లో, గుట్టల వెంబడి సీడ్ బాల్స్ వేయాలని చెప్పారు. ఈ సమావేశంలో ఎంపీడీవోతో పాటు, ఎంపివో, ఏపీడీ, ఏపీఎం, ఈసీ, తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీల అమలు జాడేది

**-యూత్ ప్రధాన కార్యదర్శి దుప్పటి సుజయ్ రానా**

*పరకాల, జూలై 2, (ప్రభాతవార్త)*



తెలంగాణ శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఆరు గ్యారెంటీల వాగ్దానాలు అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడిచిన అమలు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ వైఫల్యం చెందిందని పట్టణ బిఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి దుప్పటి సుజయ్ రానా అగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన ప్రజలకు ఒరిగిందేమి లేదని అన్నారు. కల్యాణలక్ష్మి పథకంతో పాటు తులం బంగారం, రైతు భీమా, రైతు బంధు, ఆసరా పింఛన్ల పెంపు, నిరుద్యోగ భృతి, మహాలక్ష్మి పథకం లాంటి మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను కాంగ్రెస్ పార్టీ నిలువునా ముంచిందన్నారు. కేసీఆర్ హయాంలో రైతులను ఆదుకునే విధంగా రైతు బంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మి, ఆసరా పెన్షన్ల పెంపు లాంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి దేశంలోనే సుపరిపాలన అందించిన రాష్ట్రంగా తెలంగాణ గుర్తింపు సాధించిందన్నారు. కనీసం సామాజిక భద్రత పింఛన్లను ఇవ్వలేని దౌర్భాగ్య స్థితిలో కాంగ్రెస్ పార్టీ పాలన ఉందని సుజయ్ రానా ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చని పక్షంలో ప్రభుత్వంపై పోరాటం చేసేందుకు వెనుకాడబోమని పేర్కొన్నారు.

## టిజిఎస్ఆర్టిసి వరంగల్-I డిపోలో వన మహోత్సవం

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వరంగల్-1 డిపో మేనేజర్ వంగల మోహన్‌రావు ఆధ్వర్యంలో హన్మకొండ బస్టాండ్ ప్రాంగణంలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్-1తో పాటు ఒకటిగా సహకరిస్తూ 50 మొక్కలను హన్మకొండ బస్ స్టేషన్ ప్రాంగణంలో నాటించారు. వన మహోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి పర్యావరణాన్ని కాపాడాలని ప్రయతిస్తున్నారని వరంగల్-1 డిపో మేనేజర్ వంగల మోహన్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ వన్ డిపో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్‌తో పాటు టిఐ2, టిఐ3 , ఏడీసీలు, సెక్యూరిటీ సిబ్బంది, కండక్టర్లు, డ్రైవర్లు, గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ ప్రయాణికుల లక్కీడ్రా విజేతల ప్రకటన

*ప్రభాతవార్త-బాలసముద్రం:*



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వరంగల్-1 డిపో పరిధిలో నడుస్తున్న వరంగల్ నుండి నిజామాబాద్‌కు డిలక్స్ బస్సులో మహిళా ప్రయాణికులకు హనుమకొండ బస్టాండు ప్రాంగణంలో సోమవారం రీజినల్ మేనేజర్ డి.విజయ్‌భాను చేతుల మీదుగా లక్కీ డ్రా ద్వారా విజేతలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ విలేకరులతో మాట్లాడుతూ మహిళలు డిలక్స్ బస్సులలో ప్రయాణము చేసి సురక్షితముగా వారి గమ్య స్థానాలకు చేరుకోవాలని కోరారు. లక్కీడ్రా నందు బహుమతులు గెలుచుకున్న వారికి రీజినల్ మేనేజర్ డి.విజయభాను శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వరంగల్-1 డిపో మేనేజర్ వంగాల మోహన్‌రావు మాట్లాడుతూ డీలక్స్ బస్సుల్లో ప్రత్యేక గిఫ్ట్ బాక్సులను ఏర్పాటు చేశామని, మహిళా ప్రయాణికులు బస్సు దిగేముందు తమ టికెట్ వెనుక పేరు, ఫోన్ నెంబర్ రాసి గిఫ్ట్ బాస్సులో వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి రీజినల్ మేనేజర్ కేశరాజు బానుకిరణ్, అసిస్టెంట్ మేనేజర్ చిమ్మని సంతోష్‌కుమార్, ఆర్టీసీ సిబ్బంది, బస్టాండు ప్రయాణికులు పాల్గొన్నారు.

## ఈ నెల 4న మొరంపల్లి బంజర సంత పాట

*బూర్గంపహాడ్, (ప్రభాతవార్త) :*

ఈ నెల 4న మోరంపల్లి బంజర గ్రామపంచాయతీ నందు సంత పాట నిర్వహించడం జరుగుతుందని మోరంపల్లి బంజర గ్రామపంచాయతీ కార్యదర్శి భవాని అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ .. గురువారం ఉదయం 11 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయం నందు డీఎల్‌పీవో సుదీప్ అధ్యక్షుడు ప్రత్యేక అధికారి జమలారెడ్డి ఆధ్వర్యంలో బహిరంగ వేలంపాట నిర్వహించడం జరుగుతుందని అన్నారు వేలంపాటలో పాల్గొను వారు గ్రామపంచాయతీకు ఏ విధమైన బకాయిలు ఉండకూడదన్నారు. కాల పరిమితి ఈ నెల 5 నుంచి 31 మార్చి 2025 వరకు ఉంటుందన్నారు. పాట సమయంలో రూ.1లక్ష డిపాజిట్ కట్టాలన్నారు.

## వినిపించని పోలీస్ సైరన్

**-విధుల్లో అలసత్వం..కనిపించని గస్తీలు..**

**-భయాందోళనలో పట్టణ ప్రజలు**

*పరకాల-ప్రభాతవార్త:*

శాంతి భద్రతల పరిరక్షణ, రాత్రి వేళల్లో దొంగలను పట్టుకోవడం, అల్లరి మూకలను అదుపు చేయడం, గొడవలను అరికట్టడంలో పోలీసులు విఫలమవుతున్నారు. రాత్రి వేళల్లో విధుల్లో ఉన్న పోలీసులు సక్రమంగా విధులు నిర్వహించకపోవడంతో దొంగతనాలు పెరుగుతున్నాయి. రాత్రి సమయాల్లో అప్రమత్తంగా ఉండాల్సిన పోలీసులు నిద్ర మత్తు ప్రదర్శిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పట్టణంలో ఇటీవల దొంగల బెడద, రాత్రి వేళల్లో మందుబాబుల ఆగడాలు, గంజాయి గ్యాంగులు బాగా పెరిగాయి. ఇలాంటి పరిస్థితుల్లో పోలీసులు విధుల్లో నిర్లక్ష్యం, గస్తీలపై అలసత్వం వహించడంపై ప్రజలు భయాందోళన చెందుతున్నారు. కొంతమంది పోలీస్ సిబ్బందితోనే ఆ శాఖకు మచ్చ వస్తుందని పలువురు పేర్కొంటున్నారు. పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో రాత్రి వేళల్లో బహిరంగంగా కొందరు మద్యం సేవించి అల్లర్లకు దిగుతున్నారు. పెట్రోలింగ్ పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. బైకు రేస్‌లతో పాటు రాంగ్ రూట్ ఆపై ర్యాష్ డ్రైవింగ్ చేస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలోని పలు కాలనీల్లో అర్ధరాత్రి వరకు బెల్టు షాపుల్లో మద్యం విక్రయాలు జరుగుతున్న అటు ఎక్సైజ్ అధికారులు గాని, ఇటు పోలీసులు గాని కట్టడి చేయడంలో విఫలమవుతున్నారు. పట్టణంలోని చాలా కాలనీల్లో పోలీసులు పెట్రోలింగ్, గస్తీలు నిర్వహించడం లేదని ఆయా కాలనీల ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పోలీస్ పెట్రోలింగ్‌తో పాటు గస్తీలు జరపాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

## ప్రయాణికులకు టీఎస్ ఆర్టీసి శుభవార్త

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

తెలంగాణ రాష్ట్రరోడ్డు రవాణా సంస్థ వరంగల్-1 డిపో వరంగల్ నుండి హైదరాబాద్ వరకు రాజధాని, ఏసీ సర్వీసులు వరంగల్ బస్టేషన్ నుండి నడుపుతున్నట్లు వరంగల్-1 డిపో మేనేజర్ వంగల మోహన్‌రావు తెలిపారు. ప్రతిరోజు ఉదయం 6, 7,8 గంటలకు సాయంత్రం 5గంటల వరకు వరంగల్ బస్టేషన్ నుండి హైదరాబాద్‌కు రాజధాని ఏసీ సర్వీసులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఇట్టి సదవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగపరుచుకోవాలని డిపో మేనేజర్ వంగల మోహన్‌రావు కోరారు.

# ములుగు బంజారుల ఆధ్వర్యంలో ఐఎఫ్ఎస్ కు సన్మానం

**ఎంత ఉన్నత స్థాయిలో ఉన్నా**
**జాతి అభ్యున్నతికి పాటుపడాలి**
**భూక్య జంపన్న నాయక్, డా. పోరిక రవీందర్, అంగోతు రాజు, కొర్ర రాజు**
**బంజారుల విద్యాభివృద్ధికి సహాయం అందిస్తా**
**సివిల్స్ లక్ష్యంగా విద్యార్థులు చదువుకోవాలి**
**ఐ.ఎఫ్.ఎస్ ర్యాంకు సాధించిన పోరిక లవ కుమార్**

**ములుగు, జూలై 2, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా కేంద్రంలో ఇటీవల విడుదలైన సివిల్స్ ఫలితాల్లో ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ లోని ఐఎఫ్ఎస్ ఉద్యోగం సాధించిన పోరిక లవకుమార్‌ను ములుగు బంజార కుటుంబ సభ్యులు మంగళవారం శాలువాలు, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బంజారా నాయకులు మాట్లాడుతూ ఎవరు ఏ స్థాయిలో ఉన్న మన జాతిని మరిచిపోవద్దని, జాతి కోసం ఎవరైతే కష్టపడి చదివుతారో వారు జాతి అభ్యున్నతికి తోడ్పాటు అందించాలని అన్నారు. మన జాతిలో ఉన్న నిరుపేదల కోసం సహకారం అందించాలని, బంజారా కులంలో చాలా మంది ఉన్నతమైన స్థితిలో న్నారని, ఎవరు కూడా జాతిని ప్రోత్స హించే ఉన్నతమైన కార్యక్రమాలు చేపట్టకపోవడం సమంజసం కాదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ఎస్ ఉద్యోగం సాధించిన పోరిక లవకుమార్ మాట్లాడుతూ తాను ఇంత ఉన్నత స్థాయికి చేరుకోవడానికి జన్మనిచ్చిన తల్లిదండ్రులు, చదువు నేర్పిన గురువులు కారణమని ఆయన తెలిపారు. సివిల్స్ ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు సలహాలు సూచనలు ఇచ్చి తన వంతు సహకారం అందిస్తానని ఆయన అన్నారు. ఇష్టంతో కష్టపడి చదువుకున్నప్పుడే అనుకున్న లక్ష్యం నెరవేర్చుకోగలుగుతారని ఆయన తెలిపారు. జాతికి, జాతి ఉన్నతి కోసం తాను శక్తివంచన లేకుండా పాటుపడుతానని లవకుమార్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోరిక లవ కుమార్ తో పాటు తల్లిదండ్రులు పోరిక ప్రమీల సూరిదార్ సింగ్, డా. పోరిక రవీందర్ నాయక్, పాల్తియా సారయ్య, అంగోతు రాజు, పోరిక అనంతరాం, భూక్య జంపన్న నాయక్, మూడ్ కసన్ సింగ్, పోరిక సునీల్ కుమార్, పోరిక శంకర్, గుగులోతు కిషన్, పాడ్య రవి, అజ్మీర దశరత్, కొర్ర రాజు, లావుడియా రమేష్, మాలోతు రమేష్, భూక్య రవికాంత్, అజ్మీర బావ్ సింగ్, బానోతు స్వామిదాసు, భూక్య సర్దార్, గుగులోతు తిరుపతి, బానోత్ అనిల్, అజ్మీర నర్సింగ్, చంటి పాడ్య, జరుపుల పవన్, పాడ్య తులసీరాం, అజ్మీర దేవ్ సింగ్, ధరం సోతు బాలాజీ, భూక్య రవి, నాగరాజు, తిరుపతి, గణేష్, కుమార్ పాడియా తదితరులు పాల్గొన్నారు.



## 4న జరిగే విద్యార్థి సంఘాల బంద్‌ను విజయవంతం చేయండి

**నీట్, నెట్ పరీక్షలను రద్దుచేయాలి**
**నీట్, నెట్ పరీక్షలను తిరిగి నిర్వహించాలి**
**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తోకల రవి**
**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్**

***ములుగు, జూలై 2, ప్రభాతవార్త :***
విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 4 వ తేదీన జరిగే విద్య సంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తోకల రవి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ నీట్ పరీక్షల్లో జరిగిన పేపర్ లీకేజీ అవకతవకలపై సుప్రీం కోర్టు జడ్జి చే విచారణ జరిపించి నీట్ పరీక్షను తిరిగి నిర్వహించాలని, ఎన్‌టిఏ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, నీట్ విద్యార్థుల పట్ల ఎన్‌డిఏ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జూలై 4 న రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బంద్ ను జయప్రదం చేయాలని వారు కోరారు. నీట్ పరీక్షల్లో పేపర్ లీకేజీ ఆవకతవకలు జరిగాయని దేశమంతా ఆందోళనలు జరుగుతున్న నేపథ్యాన్ని మరవక ముందే మొన్న దేశ వ్యాప్తంగా నిర్వహించిన యుజీసీ ఎన్‌ఏటి పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. నీట్ పరీక్షల్లో మొత్తం 23 లక్షల 33 వేల 297 మంది, యుజీసీ ఎన్‌ఏటీ పరీక్షల్లో మొత్తం 11 లక్షల మంది విద్యార్థులు పరీక్ష రాశారని వారు తెలిపారు. నీట్ పరీక్షల కుంభ కోణానికి బాధ్యత వహిస్తూ వెంటనే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలని, కేంద్ర పరీక్షల నిర్వహణ బాధ్యత రాష్ట్రాలకు అప్పజెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. టిఐఎస్ఎస్ ముంబయి, ఐఐటి ముంబై నుండి హైదరాబాద్ నుంచి ఇప్పటి వరకు విద్యార్థి సంఘాల నేతల అక్రమ అరెస్టులు, నిర్బంధాలు, యూనివర్సిటీలలో స్వేచ్ఛ వక్రీకరణ ప్రజాస్వామ్యం అణిచివేత చర్యలు ఆపాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షలను రాష్ట్రాలకే నిర్వహించేలా అప్పజెప్పాలని, విద్యార్థులు లేరని పాఠశాలలను మూసి వేసే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ నెల 4 న జరిగే బంద్‌ను విజయవంతం చేయడానికి స్వచ్ఛందంగా పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు సహకరించాలని తీగల రవీందర్, కుమ్మరి సాగర్‌లు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ ఎఫ్ నాయకులు సోడి అశోక్, రామ్ చరణ్, వేణు, వంశీ పాల్గొన్నారు.



## నిరుద్యోగుల సమస్యలపై తహసీల్దార్‌కు బిజెపి వినతి

**నిరుద్యోగులకు ఉద్యోగ భృతి కల్పించాలి**
**జీవో నెం. 317 ను వెంటనే రద్దు చేయాలి**
**25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించాలి**
**బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం**
**బిజెవైఎం ములుగు జిల్లా అధ్యక్షులు రాయంచు నాగరాజు**

**ములుగు, జూలై 2, ప్రభాతవార్త :** బిజెవైఎం మండల అధ్యక్షులు జక్కుల కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిరుద్యోగుల సమస్యలపై ములుగు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, యువమోర్చా జిల్లా అధ్యక్షులు రాయంచు నాగరాజు పాల్గొని మాట్లాడారు. నీళ్ళ, నిధులు నియామకాలు అంటూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగినప్పటి నుండి నేటి వరకు నియామకాల విషయంలో మోసపోతూనే ఉన్నారని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసినట్టే కొత్తగా ఏర్పడ్డ కాంగ్రేస్ ప్రభుత్వం కూడా నిరుద్యోగులను మోసం చేస్తుందని అన్నారు. నిరుద్యోగులను మోసం చేస్తున్న విషయంపై బిజెపి యువ మోర్చా గత కొన్ని సంవత్సరాలుగా పోరాటం చేస్తూనే ఉందని, అయినప్పటికీ ఈ నియంతృత్వ ప్రభుత్వం కనీస స్పందన లేకుండా కాలం గడుపుతూ పబ్బం గడుపుతుందని తెలిపారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని, గ్రూప్ 1 లో 1 : 100 ప్రకారం క్వాలిఫై చేయాలని, గ్రూప్ 2, 3 లో అదనంగా పోస్టులను పెంచాలని, 25 వేల ఉద్యోగాలతో మెగా డీఎస్సీ నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుత పరీక్షా తేదీలను వాయిదా వేసి నూతన తేదీలను ప్రకటించాలని, అదే విధంగా అన్ని నియామకాల్లో మహిళా అభ్యర్థులకు 33 శాతం రిజర్వేషన్ కేటాయించాలని, పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లో అభ్యర్థులకు అన్యాయం చేస్తూ జీవో నెం. 46 ను రద్దు చేయాలని బిజెపి యువ మోర్చా డిమాండ్ చేస్తుందన్నారు. లేని క్రమంలో ప్రభుత్వ అరాచక పాలనను ఎప్పటికప్పుడు ఎండగడుతూ నిలదీస్తామని వారు హెచ్చరించడం జరిగింది. జీవో 317 వల్ల ములుగు జిల్లాలో ఉద్యోగులు ఎక్కువగా స్థానికేతరులు రావడం వల్ల ఇక్కడ ఉన్నటువంటి యువతకు ఉద్యోగ అవకాశాలు రాకుండా పోతున్నాయని వారు వివరించారు. దీనిని దృష్టిలో ఉంచుకొని 317 జీవోను రద్దు చేయాలని స్థానికులకు అవకాశాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల కార్యదర్శులు యాద సంపత్, హేమాద్రి, కిసాన్ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తి హరీష్, అసెంబ్లీ ఇంచార్జీ బొజ్జ సిద్దార్థ్, జిల్లా ఉపాధ్యక్షులు పులి ప్రవీణ్, జిల్లా కార్యదర్శి మహేష్, నాయకులు సిద్దు, దేవ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## మారేడు గొండ చెరువు వరదతో రోడ్డుకు పొంచి ఉన్న ప్రమాదం

**వరద నీరు పోయే పర్ధితి లేకోవడం వరద ఉధృతికి బీటీ రోడ్డుకు గండ్లు పడే అవకాశం ?**
**లక్షల రూపాయలతో నిర్మించిన రోడ్డు ధ్వంసం ?**
**చెరువు కట్టకు కనీసం రింగ్ బండ్ ఏర్పాటు చేస్తే**
**అటు రైతులకు ఇటు రోడ్డు కు మేలు జరుగుతుంది**

**ములుగు, జూలై 2, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామ శివారులోని మారేడు గొండ చెరువు తెగిపోవడంతో వచ్చే వరద నీటి ఉధృతికి నూతనంగా ఏర్పాటు చేసిన బీటీ రోడ్డు కొట్టుకు పోయి ధ్వంసమయ్యే పరిస్థితి నెలకొంది. అదే జరిగితే లక్షలాది రూపాయలు వెచ్చించి ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన రోడ్డు కొట్టుకు పోయి లో తట్టు గ్రామాలకు, భూపాలపల్లి మండలానికి వెళ్లే ప్రజల రవాణా స్తంభించి పోతుంది. మారేడు గొండ చెరువు గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు కట్టకు మొత్తం 4 చోట్ల పెద్ద గండ్లు పడి నీరంతా బయటికి పోయింది. వరద నీటి ఉధృతికి రోడ్డు పలు చోట్ల పూర్తిగా ధ్వంసమైంది. మారేడు గొండ ఆయకట్టు పంట పొలాలు కొట్టుకుపోవడమే గాక భూముల ఆనవాళ్ళు లేకుండా కొట్టుకుపోయి ఇసుక మేటలు వేశాయి అలాగే బూర్గుపేట గ్రామానికి చెందిన రెండు వరదలో కొట్టకుపోయి ఇద్దరు ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు మృతి చెందారు. అప్పటి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన రోడ్డు ఏర్పాటు చేసింది. అయితే నిధుల లేమితో మారేడు గొండ చెరువు కట్టను మరమ్మతులు చేయకపోవడంతో ఇప్పటికీ రైతులు రెండు పంటలు నష్టపోయారు. ప్రస్తుతం కూడా ఈ సీజన్‌లో కూడా నిధులు మంజూరు కాకపోవడంతో మారేడు గొండ చెరువు కట్ట మరమ్మతులు అయ్యే పరిస్థితి నెలకొంది. అయితే వర్షాకాలం ప్రారంభమైనందున వర్షాలు కురిస్తే మారేడు గొండ చెరువు గండ్ల ద్వారా వచ్చే వరద నీట ఉధృతికి సుమారు కిలో మీటరు దూరం వరకు రోడ్డు కొట్టుకుపోయే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైన సంబంధిత అధికారులు చెరువు పరిస్థితిని, రోడ్డు పరిస్థితిని నూతనంగా వచ్చి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని, అలాగే రోడ్డుకు పొంచి ఉన్న ప్రమాదాన్ని మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లాలని ప్రజలు కోరుతున్నారు.



ఏటూరునాగారం వార్త
మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం



# పరిశుభ్రత, ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీ

### స్వచ్ఛతా డ్రైవ్ నిర్వహించిన గ్రామ పంచాయతీ

ఏటూర్‌నాగారం,జూలై 2, ప్రభాతవార్త:

స్థానిక గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛతా డ్రైవ్ పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుధ్యంపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రమాదేవి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆమె తెలిపారు. మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అంటూ అవగాహన కల్పించారు. రోడ్లపై చెత్త, చెదారం వేయరాదని సూచించారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు తమ ఇంటి యందు చెత్తను గ్రామ పంచాయతీ వారు ఏర్పాటు చేసిన చెత్త కుండీల్లో వేయాలని సూచించారు. తమ ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, తద్వారా సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చని అవగాహన కల్పించారు. స్వచ్ఛ ఏటూర్‌నాగారం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రవీందర్, బిల్ కలెక్టర్లు సర్వ వెంకయ్య, కుమార్, లక్ష్మీ నారాయణ, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# నిరుద్యోగుల పేరిట భారాసా రాజకీయ కుతంత్రం

### కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధికార ప్రతినిధి కత్తెరపల్లి భాస్కర్

ములుగు, జూలై 2, ప్రభాతవార్త :

గ్రూపు 1 నోటిఫికేషన్ ఇచ్చి రెండు సార్లు రద్దు చేసి ప్రశ్నాపత్రాలు లీక్ చేసి టీజీపీఎస్సీ లాంటి ప్రతిష్టాత్మక వ్యవస్థను భ్రష్టుపట్టించిన భారాస పార్టీ నాయకులు నిరుద్యోగుల సమస్యలపై మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లే అవుతుందని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధికార ప్రతినిధి కత్తెరపల్లి భాస్కర్ ఎద్దేవా చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆయన ప్రభావార్త తో మాట్లాడుతూ భారాస ప్రభుత్వం 10 ఏండ్లు పరిపాలన చేసినప్పుడు ఎన్ని జాబ్ క్యాలెండర్లు, ఎన్ని ఉద్యోగాలు నోటిఫికేషన్లు ఇచ్చారని, ఇప్పుడు జాబ్ క్యాలెండర్ కోసం డిమాండ్ చేస్తున్నారని ఆయన అన్నారు. 2012 తర్వాత ఒక దశాబ్దానికి ఇచ్చిన గ్రూపు 1 ఎంత సవంర్స్ వంతంగా నిర్వహించారో మన అందరికీ తెలిసిందేనని తెలిపారు. కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల కాలంలోనే 11000 పోసులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామని, అలాగే 560 పైగా పోస్టుల భర్తీకి గ్రూప్ 1 పరీక్ష నిర్వహించామని తెలిపారు. నిరుద్యోగుల ఉసురు పోసుకొని రాష్ట్రంలో అధి కారం కోల్పోయినప్పటికీ భారాస నాయకులు తమ తీరు మార్చుకోలేదని, అబద్దాలతో ప్రజలను నిరుద్యోగులను తప్పు దోవ పట్టించాలని చూస్తున్నారని తెలిపారు. పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడి ఇప్పుడు వారిని రెచ్చగొడుతూ రాజకీయ పబ్బం గడపాలని చూస్తున్నారని ఆయన విమర్శించారు.



# మాట నిలుపుకున్న మా మంచి లీడర్

### పెద్దాపూర్‌లో 10వ తరగతి టాపర్లకు సన్మానం

### ముగ్గురు విద్యార్థులకు ప్రోత్సహకాలు అందజేత

### విద్యార్థుల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తా

### కాంగ్రేస్ గ్రామ కమిటీ అధ్యక్షులు మామిండ్ల రాజు

వెంకటాపూర్, జూలై 2, ప్రభాతవార్త :

ములుగు నియోజకవర్గంలోని పెద్దాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గ్రామ కమిటీ అధ్యక్షులు మామిండ్ల రాజు మంత్రి సీతక్క స్పూర్తిగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగానే ఆయన 2024 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షల ముందు పరీక్షా ప్యాడులు, పెన్నులు, పెన్సిల్స్, ఎరేజర్లు ఇచ్చి 10/10 జీపీఏ వచ్చిన విద్యార్థులకు ప్రోత్సహకాలు ఇస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ఊరుకొండ సాహిత్యకు ప్రథమ బహుమతిగా రూ. 5016 లు, ద్వితీయ స్థానం సాధించిన ఊరుగొండ శ్లోకకు రూ. 3016 లు, తృతీయ స్థానం సాధించిన మానుక సింధుజ కు రూ. 2016 లు అందజేసి మాట నిలుపుకున్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి తనవంతు సహాయం అందజేసి ఆదుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ గురజాల సంతోష్ రెడ్డిని విద్యార్థినీల తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఇదే కార్యక్రమంలో దాత మామిండ్ల రాజును పలువురు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ. సుకురు, కిసాన్ సెల్ అధ్యక్షులు గట్టు మహేందర్, గౌడ సంఘం అధ్యక్షులు పెరుమాళ్ల నవీన్, యూత్ నాయకులు మాదుగుల ప్రశాంత్, చెరుకు రాజు తదితరులు పాల్గొన్నారు.




# ఈ సార్ కు ఇక్కడ ఏం పని

### - విధులు ఎగ్గొట్టి వ్యాఖ్యాతగా అవతారం

ఎలిగేడు,ప్రభాతవార్త :

విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దవలసిన ఓ ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడు మంగళవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఎలిగేడు మండల పరిషత్ భవన ఆధునీకరణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో వ్యాఖ్యాతగా పనిచేయడంపై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఎలిగేడు జిల్లా పరిషత్ పాఠశాలలో గణితం బోధించే ఉపాధ్యాయుడు విద్యార్థులకు పాఠాలు బోధించకుండా రాజకీయ నాయకుల కార్యక్రమాలకు వ్యాఖ్యతగా వెళ్లడంపై మండలంలో విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ ఏ విధంగా ఉందో విద్యాశాఖ అధికారులు ఎంత నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నారు. అర్థమవుతుంది. ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విద్యార్థుల సంఖ్య తగ్గి ప్రభుత్వ ఉపాధ్యాయులు సరిగ్గా పాఠాలు చెప్పారనే తల్లిదండ్రుల అభిప్రాయలకు ఒక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు విధులు ఎగ్గొట్టి వ్యాఖ్యతగా తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇన్నాళ్లి మండల విద్యాధికారి పర్యవేక్షణ లేక ఉపాధ్యాయులు సమయపాలన పాటించక ఇష్టానుసారంగా పాఠశాలకు వస్తున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్న విద్యాశాఖ అధికారి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతు న్నాయి.పాఠశాలలో పాఠాలు చెప్పవలసిన ఉపాధ్యాయుడు రాజకీయ నాయకుల వేదికలపై వాఖ్యతగా వ్యవహరించడంపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయమై వివరణ కోసం జిల్లా విద్యాధికారిని సంప్రదించగా సెల్ అందుబాటులోకి రాలేదు.



# మరమత్తుల కారణంగా విద్యుత్ సరాఫరలో అంతరాయం

ప్రభాతవార్త కన్నాయిగూడెం

33కేవి విద్యుత్ లైన్ మరమత్తుల కారణంగా 3,07,2024వ తేది నుండి 5,07,2024 తేది వరకు కన్నాయిగూడెం మండల అన్ని గ్రామల్లో ఉదయం 10గంటల నుండి మద్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్‌శాఖ జిల్లా అధికారి తెలిపారు వాతావరణం సహకరించని యెడల మరో రోజు మరమత్తులు చేయనున్నాట్లు తెలిపారు.కాబట్టి మండల ప్రజలు గమనించి సహకరించాలని కోరినారు

# ఘనంగా శ్యాముల్ హానీమన్ వర్ధంతి

ప్రభాతవార్త, సుబేదారి :

హోమియో వైద్య పితామహుడు డాక్టర్ శామ్యూల్ హానిమన్ వర్ధంతి మంగళవారం ఒరుగల్లు హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ (ఓహెచ్ఎంఏ), ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతి ఫిజిషన్స్ (ఐఐహెచ్‌పీ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ఓహెచ్ఎంఏ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కే. సుధాకర్‌రావు హోమియో వైద్య పితామహుని చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి నామసాని రాంబాబు మాట్లాడుతూ హోమియో వైద్యాన్ని ప్రజలకు అందించిన డాక్టర్ శామ్యూల్ హానీమాన్ మానవాళికి గొప్ప మేలు చేశారన్నారు. ఈ హోమియో వైద్య విధానంలో వ్యక్తి యొక్క శారీరక, మానసిక, వ్యాధి లక్షణాలను పరిగణలోకి తీసుకొని అవే లక్షణాలు కలిగిన హోమియో మందును ఎన్నుకొని చికిత్స చేస్తారని అన్నారు. తద్వారా ఆధునిక యుగంలో వచ్చే ఎన్నో రకాల వ్యాధులు హోమియో మందులతో నయం చేస్తున్నారని తెలిపారు. ఐఐహెచ్‌పీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఓహెచ్ఎంఏ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ పాపుశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ హోమియో వైద్యం దినదినం అభివృద్ధి చెందుతుందని, ఇంకా ప్రజల్లోకి పోవాలనే ఉద్దేశంతో నిత్యం ఉచిత హోమియో వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. నేడు చాలామంది ప్రజలు రోజు రోజుకు హోమియో వైద్యాన్ని ఆదరిస్తున్నారని చెప్పారు. ఒక వినూత్న విప్లవమాత్మకత వైద్య విధానాన్ని డాక్టర్ హానీమాన్ ఆవిష్కరించి ప్రజలకు అందించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఓహెచ్ఎంఏ ట్రెజరర్ డాక్టర్ బాసాని శ్రీకాంత్, ఐఐహెచ్‌పీ, ఓహెచ్ఎంఏ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ బి.పవన్‌కుమార్, తదితరులు పాల్గొని డాక్టర్ హానీమాన్‌కు నివాళులర్పించారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం యూత్ డిక్లరేషన్‌ను అమలు చేయాలి

### - మాజీ సర్పంచ్ సంగం సాగర్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మొన్నటి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ఏదైతే యూత్ డిక్లరేషన్ పేరిట యువకులకు న్యాయం చేస్తామని ప్రకటన చేసిందో దాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని బర్ధిపూర్ మాజీ సర్పంచ్ సగం సాగర్ డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం మండలంలోని బర్దిపూర్ గ్రామంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో దొంగ హామీలతో గద్దెనెక్కిని ఈ ప్రభుత్వం పక్కాగా యువకులకు, విద్యార్థులకు యూత్ డిక్లరేషన్ పేరిట ఇచ్చిన హామీలు ఏవైతే ఉన్నాయో సంవత్సర కాలంలో రెండు లక్షల ఉద్యోగాల భర్తీ కావచ్చు, జాబ్ క్యాలెండర్ కావచ్చు, 18 సంవత్సరాల పైబడిన యువతులకు స్కూటీలు కావచ్చు, యూత్ కమిషన్ ద్వారా వడ్డీలేని 10 లక్షల రుణం కావచ్చు, 4 వేల నిరుద్యోగ భృతి ఆదే విదంగా ఎస్సీ, ఎస్టీ, అంగవైకల్యం కలిగిన వారి బాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీని తక్షణమే నెరవేర్చాలని కోరారు. హామీలతో ఆశా చూపి నిరుద్యోగ యువతను మోసం చేసిన ఈ ప్రభుత్వం వారి ఆగ్రహానికి బలి కాక తప్పదని స్థానిక సమావేశంలో అభిప్రాయపడ్డారు.



# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

కాటారం/కాళేశ్వరం(మహాదేవపూర్), ప్రభాతవార్త

ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మహాదేవపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. మహాదేవపూర్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో ఎంతమంది వైద్యు లున్నారు. విధులకు హాజరైన సిబ్బంది వివరాలు అడిగి తెలుసు కున్నారు. ప్రతి రోజు ఎంతమంది రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారని హాస్పిటల్ సూపరింటెండెంట్ ను వివరాలు అడిగి తెలుసు కున్నారు. అనంతరం హాస్పిటల్ లోని ఆపరేషన్ థియేటర్, డయాలిసిస్ సెంటర్ ఓపి విభాగాన్ని పరిశీలించారు. హాస్పిటల్ లో వైద్య పరికరాలకు అలాగే మౌలిక సౌకర్యాలు కల్పనకు ప్రతిపాదనలు అందజేయాలని సంబంధిత వైద్యాధికారులను ఆదేశించారు. మండలం పరిధిలోని ప్రతి మారుమూల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలిని కలెక్టర్ అన్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున హాస్పిటల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వ హిస్తూ పరిశుభ్రంగా ఉంచాలని సూపరింటెండెంట్ ను కలెక్టర్ ఆదే శించారు. సీజనల్ వ్యాధులు ప్రబలే కాలమని సిబ్బంది నిబద్ధతో పని చేసి సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు చేపట్టాలని సూచించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, ఏ సమయంలో ప్రజలు అత్యవసర సేవలకు వస్తారో తెలియని పరిస్థితి కాబట్టి అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ఈ సీజన్లో లో డెంగీ, మలేరియా వంటి జ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున అంటువ్యాధులు ప్రబలే గ్రామాల్లో అత్యవసర వైద్యసేవలు నిర్వహించి పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే విధంగా వైద్యాధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని అన్నారు.



అనంతరం మండలంలోని మెట్‌పల్లి, ఎస్సి కాలనిలో మండల పరిషత్ పాఠ శాలలో జరుగుతున్న మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయా లని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి చిన్న పిల్లలతో కొద్ది సేపు ముచ్చటించారు. అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలకు అందించే పోషక పదార్థాలు పరిశీలించి బాలా మృతం ప్యాకెట్ ను బాలింతకు అందించారు. కాళేశ్వరం నుండి కుంట్లమ్ గ్రామానికి వెళ్లే రహదారి పరిశీలించి 5 కిలో మీటర్ల మేర పాడైనందున అట్టి రోడ్డు నిర్మాణానికి అయ్యే అంచనా వ్యయ నివేదికలు అంద చేయాలని సంబంధిత పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదే శించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించి రేపు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యటన ఉన్నందున చేపట్టే కార్యక్రమ వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, పంచాయతీ రాజ్ ఈఈ దిలీప్, తహసీల్దార్ ప్రహలాద్, ఎంపీడీఓ చంద్రశేఖర్, పంచాయతీ రాజ్ డిఈ సాయిలు, ఏఈ రవీందర్, మహాదేవపూర్ సీడీపిఓ రాధిక, ఎంపిపి రాణిబాయ్,పాల్గొన్నారు.

# ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబు

మహాముత్తారం, జూలై 2, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గంలోని మహా ముత్తారం మండలంలోని గండి కామారం గ్రామానికి చెందిన గండి ప్రశాంత్ గారికి రూ. 70 వేల ఎల్ఓసీ మంజూరు చేసి ఇప్పించారు. మంగళ వారం మంథని నియోజకవర్గంలోని మహాముత్తారం మండలం గండికామారం గ్రామానికి చెందిన గండి ప్రశాంత్‌కి వేరికోస్ వీన్స్ కి సంబంధించిన (70,000) ఎల్ఓసీ) నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి శ్రీధర్‌బాబు కు తెలువగా వెంటనే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి రూ. 70 వేల ఎల్ఓసీ మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆసుపత్రి సహాయకులు వారికి హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

# కేటీపీపీలో విద్యుత్ ఉద్యోగుల సంబరాలు

**-200 రోజులు నిరంతరం విద్యుత్ ఉత్పత్తి చేసిన 600 మెగావాట్ల ప్లాంట్**

గణపురం, జూలై 2, ప్రభాతవార్త



మండలంలోని చెల్పూర్‌లోని కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్-2వ దశలో 600 మెగావాట్ల ప్లాంట్ 200 రోజులుగా నిరంతరాయంగా విద్యుత్ ఉత్పత్తి అయినందుకు అధికారులు మంగళవారం సంబరాలు జరుపు కున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ 600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు లభించడంతో ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. నేటికి గత 200 రోజులుగా నిరంతరాయంగా విద్యుత్ అందించిన 600 మెగావాట్ల ప్లాంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ప్లాంట్‌గా కేటీపీపీని గుర్తించడంపై ప్లాంట్‌లో వివిధ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# చెరువు మరమ్మత్తు పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలి

**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

పరకాల,జూలై 2, ప్రభాతవార్త

చెరువు కట్ట మరమ్మత్తు పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండల కేంద్రంలోని చెరువు కట్ట కోతకు గురై ప్రమాదకరమైన స్థితిలో ఉన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చెరువును అధికారులు,రైతులతో కలిసి సందర్శించారు. సుమారు రెండు కిలోమీటర్ల పైగా ఉన్న చెరువు కట్ట వెంబడి స్వయంగా నడిచి కోతకు గురైన కట్టను,దెబ్బతిన్న తూములను,మత్తడిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు చెరువు మండలంలోని అతిపెద్ద చెరువు అని ఈ చెరువు కింద సుమారు 1000 ఎకరాలు పంటలు రైతులు సాగు చేస్తారని, ఆత్మకూర్ కామారం చౌలపల్లి గ్రామా లతో పాటు అనేక గ్రామాల రైతుల పంటలకు ఉపయోగ పడు తుందని, మత్స్య కార్మికులకు ఈ చెరువు జీవనాధారంగా ఉందని అన్నారు. గత సంవత్సరం నుండి చెరువు కట్ట కోత కు గురై ఉందని గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల చెరువు కట్ట మరమ్మత్తు పనులు సకాలంలో చేయకపోవడం వల్లే నేడు చిన్న వర్షానికి గండ్లు పడి తెగిపోమే పరిస్థితి వచ్చిందని ఏ మాత్రం నిర్లక్ష్యం చేసిన పంటలు దెబ్బతినడమే కాకుండా కామారం



గ్రామంతో పాటు ఇతర గ్రామాలు కూడా మునిగిపోయే ప్రమాదం ఉంటుందని అన్నారు. చెరువు కట్ట శాశ్వత పరిష్కారం కోసం అధికారులు నివేదికలు తయారుచేసి తనకు అందించాలని తాను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసు కువెళ్లి శాశ్వత పరిష్కారం చర్యలు చేపడతానని అన్నారు. ప్రస్తుతం వర్షా కాలం ప్రారంభం అయినందున ఆత్మకూర్ చెరువు కట్టకు తాత్కాలిక మర మ్మత్తులు త్వరగా ప్రారంభించి యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న పోలీసులు

తొర్రూరు,జూలై 02,ప్రభాతవార్త

అనునిత్యం ప్రజలకు,అధికారులకు ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల వెలికి తీసే జర్నలిస్ట్ బోగోజు సురేష్ అకాల మరణం చాలా బాధాకరమని ఎస్సై కూచిపూడి జగదీష్ అన్నారు. గత 6 నెలల క్రితం గుండెపోటుతో మృతి చెందిన సురేష్ కుటుంబానికి మంగళ వారం రూ.5వేల ఆర్థిక సాయం అందజేసి వమానవత్వాన్ని చాటు కున్నారు. అంతేకాకుండా పోలీస్ సిబ్బంది సైతం మరో రూ.5వేలు అంద జేసి మేము సైతం అంటూ భరోసా నిచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లా డుతూ నిత్యం వార్తలను వెలిక్కితీస్తూ సమస్యలను తమ దృష్టికి తీసుకు వస్తూ అధికారులకు ప్రజాప్రతినిధులకు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ముందుకు సాగే సురేష్ హఠాన్మరణం చెందడం విచారకరమన్నారు. సురేష్ మృతితో కుటుంబం పెద్దదిక్కును కోల్పోయిందని వారికి ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని తమ వంతుగా సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. వారికి ఎప్పుడూ ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని మనోధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాంజీ నాయక్,రవీందర్ రెడ్డి,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులు కలసికట్టుగా పనిచేయాలి

**-ఎమ్మెల్యే రామచంద్రునాయక్**

కురవి,జూలై2,ప్రభాతవార్త



పార్టీలకు అతీతంగా ప్రజాప్రతి నిదులు కలసికట్టుగా పని చేసి నప్పుడే ప్రజలకు సరైన న్యాయం జరుగు తుందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామ చంద్రు నాయక్ అన్నారు. ఎంపిపి, ఎంపీ టిసిల పదవికాలం ముగిసి నందున మంగళవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమా వేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ పదవి విరమణ పొందినా భవి ష్యత్తులో తమవంతు బాధ్యతగా ప్రజా సమస్యల పరిష్కారంలో కృషిచేయాలన్నారు. ఈ సందర్భంగా కురవి ఎంపిపి గుగులోతు పద్మావతి రవినాయక్, ఎంపిటిసిలను శాలువాతో సత్కరించి వీడ్కోలు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కురవి హైస్కూల్లో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో వీరబాబు, తహశీల్దారు సునిల్‌రెడ్డి, జెడ్పిటిసి బండి వెంకటరెడ్డి, ఎంపిపి విజయలక్ష్మి, నాయకులు నారా యణ రాజేంద్రకుమార్, అంబటి వీరభద్రంగౌడ్, వీరన్న, ఆనందం, చిన్నం గణేష్, ఏపివో ఏకాంబరం, రవీందర్‌రెడ్డి, కాలం రవీందర్‌రెడ్డి, ఎర్ర నాగేశ్వర్‌రావు, నల్లు సుధా కర్‌రెడ్డి పాల్గొన్నారు.

# నేడు మండలంలో మంత్రి పర్యటన

**-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు**

మల్హర్‌రావు, జూలై 2, ప్రభాతవార్త



మండలంలోని కొయ్యూరు, వల్లెంకుంట గ్రామాలలో నేడు (బుధవారం) రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా రాష్ట్ర ప్రణాళిక నిధుల నుండి 20 కోట్ల వ్యయంతో నిర్మించనున్న కొయ్యూరు నుండి రుద్రారం వరకు ఆర్ అండ్ బి డబుల్ రోడ్డుకు కొయ్యూరు వద్ద శంకుస్థాపన చేయనున్నారు. అదేవిధంగా వల్లెకుంట జిల్లా పరిషత్ హై స్కూల్‌లో అదనపు తరగతి గదుల ప్రారంభోత్స వ కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు. అంతేకాకుండా మండలంలో వల్లెంకుంట, కొయ్యూరు, తాడిచర్ల, మల్లారం గ్రామాలతో పాటు ఇతర గ్రామాలలో ఎంజీఎన్ఆర్ఇజిఎస్ నిధుల ద్వారా నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభిస్తారని మంత్రి శ్రీధర్ బాబు కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు.

# షెడ్యూల్ ప్రకారం అన్ని గ్రామాల్లో వనమహోత్సవం చేపట్టాలి

పర్వతగిరి, జూలై 2, ప్రభాతవార్త

షెడ్యూల్ ప్రకారం అన్ని గ్రామాల్లో వన మహోత్స వం కార్యక్రమం చేపట్టాలని పర్వతగిరి ఎంపిడివో అన్నారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో వనమహోత్స వం కార్యక్రమం మీద పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిసెంటమ్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఐకేపీ సీసీలు, ఐకేపీ వీవోఏలతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం అన్ని గ్రామాల్లో వనమహోత్స వం కార్యక్రమం చేపట్టాలని, ప్రతి గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో కనీసం 1000 సీడ్ బాల్స్ తయారు చేసి మెగా ప్లాంటేషన్ 5వ తేదిన ప్రతి గ్రామంలో ఖాళీ ప్రదేశాల్లో, గుట్టల వెంబడి సీడ్ బాల్స్ వేయాలని చెప్పారు. ఈ సమావేశంలో ఎంపీడీవోతో పాటు, ఎంపివో, ఏపిఓ, ఏపిఎం, ఈసీ, తదితరులు పాల్గొన్నారు.

# చిల్పూర్ మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన

**మొదటి పేజి తరువాత**

ఈసందర్భంగా పదవ తరగతి విద్యార్థుల మేధాశక్తిని పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతుల కల్పనను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధిం చాలని, 10జీపీఏ సాధించి పాఠశాలకు గుర్తింపుతోపాటు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. అదేగ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యా లయాన్ని కలెక్టర్ సందర్శించి బాలికలతో మాట్లాడారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు ఉన్నతమైన విద్యతోపాటు నాణ్యమైన భోజ నాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా వైద్యశాఖ అధికారితో





కలిసి మల్కాపూర్ పీహెచ్‌సీని తనిఖీచేసి వైద్య సేవల నిర్వహణ పనితీరును అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో వైద్యసిబ్బందితో సమావేశం ఏర్పాటుచేసి సీజనల్ వ్యాధులపై ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని, నిరంతరం పారిశుధ్యం మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని, అంటువ్యాధులు ప్రభలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డాక్టర్లకు సూచించారు. ఓపీ పెంచేందుకు సిబ్బంది కృషిచేయాలని, మలేరియా, డెంగ్యూ వ్యాధులు గతంలో నమో దైన గ్రామాల వివరాలను తెలుసుకొని ముందస్తు చర్యలను తీసుకో వాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులను పేద ప్రజలు సద్వినియోగం చేసుకునేలా వైద్యసిబ్బంది కృషిచేయాలన్నారు. ప్రజలు ఎక్కువగా ఈ సీజన్‌లో కుక్క, పాముకాటుకు గురవుతారని, ప్రజలకు అవగాహన కల్పించి సత్వరమే వైద్యం అందేలా మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రతీ గర్భిణీ ప్రభుత్వ ఆస్పత్రులలోనే ప్రసవం అయ్యేలా వైద్యసిబ్బంది చూడాలన్నారు. ఆశ, ఏఎన్‌ఎంలతో మల్కాపూర్ గ్రామంలోని గర్భిణీలకు కలెక్టర్ ఫోన్‌చేయించి వారికి అందుతున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్‌లో వివిధ రకాల పరీక్షలు పెరగాలన్నారు. బీపీ, షుగర్ క్యాన్సర్ లాంటి దీర్ఘకాలిక బాధితుల వివరాలను అలాగే వారికి అందిస్తున్న వైద్య సదుపాయాలను కలెక్టర్ డీఎంహెచ్‌ఓను అడిగి తెలుసుకున్నారు. మల్కాపూర్ పీహెచ్‌సీలో స్టాఫ్ నర్సు లేనందున వెంటనే డిప్యూటేషన్‌పైన అక్కడ స్టాఫ్‌నర్సును పంపించాలన్నారు. పీహెచ్‌సీ పరిసర ప్రాంతాలలో మొక్కలను నాటి ఆహ్లాద వాతావరణం ఉండేలా చూడా లన్నారు. అలాగే ఎప్పటికప్పుడు హాస్టల్‌లో హెల్త్‌క్యాంపులను నిర్వహించి రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. చిన్నపెండ్యాలలో అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. పనులను చేపట్టి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారితోపాటు విద్య, ఇంజనీరింగ్, అమ్మఆదర్శ పాఠశాల కమిటీ పాల్గొన్నారు.

# కొత్త చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

**-వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

*వరంగల్,ప్రభాతవార్త:*

దేశవ్యాప్తంగా సోమవారం నుండి అమలవుతున్న నూతన క్రిమినల్ న్యాయ చట్టాల పట్ల ప్రజల్లో అవగాహేన కల్పించే విధంగా ముమ్మర ప్రచారం చేయాలని వరంగల్ పోలీస్ కమీషనర్ అధికారులకు సూచించారు. నూతన క్రిమిన్ న్యాయ చట్టాలతో రూపొందించిన క్రిమినల్ మేజర్ యాక్ట్ పుస్తకాలను పోలీస్ స్టేషన్లకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని వరంగల్ పోలీస్ కమీషనర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ చేతుల మీదుగా పోలీస్ అధికారులకు ఈ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ.. నూతన నేర చట్టాల ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం అందించడం జరగడంతో బాటు, సమయం ఆదా అవుతుందని, ఈ నూతన నేర చట్టాలపై అన్ని వర్గాల అవాగాహన కల్పించే విధంగా తమ పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రచారం జరిపించాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్ రాగ్యానాయక్, ఏసీపీలు జితేందర్ రెడ్డి, డేవిడ్ రాజు, ఇన్‌స్పెక్టర్లు శ్రీధర్ రావు, సంజీవ్, ఎస్ఐ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బలరాం నాయక్‌ను టీపీసీసీ ప్రెసిడెంట్‌గా నియమించాలి

**-ఆదివాసీ గిరిజన సంఘాలు కాంగ్రెస్ అధిష్టానానికి పిలుపు**

*వరంగల్,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు కోరిక బలరాం నాయక్‌ను పిసిసి ప్రెసిడెంట్‌గా నియమించాలని ఆదివాసీ గిరిజన సంఘాలు డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండలో ఆదివాసీ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో గిరిజన ఐక్య సంఘాల ముక్య నాయకులు బానోత్ నవీన్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా తుడుందెబ్బ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సిద్ధబోయిన లక్ష్మీనారాయణ, మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి బాదావత్ రాజు, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సమ్మయ్య రాథోడ్, బిఎస్‌పీ ఉమ్మడి జిల్లా కన్వీనర్ కన్నం సునీల్‌లు పాల్గొని మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన ఎంపీ ఎన్నికల్లో మూడున్నర లక్షల అత్యధిక భారీ మెజార్టీతో విజయం సాధించి ఆదివాఈస



గిరి జనుల ఆదరాభిమానాలు పొందిన నాయకుడు బలరాం నాయక్ అని కావున బలరాం నాయక్‌ని టీపీసీసీ ప్రెసిడెంట్ చేయాలని కాంగ్రెస్ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తెలుగు యూనివర్సిటీ విద్యార్థి ప్రొఫెసర్ బాబురావు, ప్రొఫెసర్ సమూలాల్ నాయకన, ఐటిసిఎల్ రిటైర్డ్ ఎంప్లాయ్ నందా నాయక్, ఎన్ఐటి రిటైర్డ్ ఎంప్లాయ్ సామల నాయక్, ప్రొఫెసర్ బూర ముత్యలింగం, లంబాడ ఐక్యవేదిక లావణ్య రాజు నాయక్, మాజీ జెడ్పిటీసీ వీరమ్మ, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షురాలు జయ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 4న ఎల్బీ కళాశాల గోల్డెన్ జూబ్లీ ముగింపు ఉత్సవాలు

*వరంగల్,ప్రభాతవార్త:*

లాల్ బహదూర్ కళాశాల 50 సంవ త్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గోల్డెన్ జూబ్లీ క్రీడా సాంస్కృ తిక పోటీలను ఈ సంవ త్సరంలో నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ, డిహెచ్ రావు తెలిపారు. మంగళ వారం ఎల్బీ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. గోల్డెన్ జూబ్లీ ముగింపు వేడుకలను ఈనెల 4న నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సాంస్కృతిక విభాగం కన్వీనర్ కొత్తపల్లి సుధాకర్, గేమ్స్ కమిటీ కన్వీనర్ బి.ప్రభాకర్, ఎన్సిసి ఆఫీసర్ కెప్టెన్ డాక్టర్ ఎం.సదానందం, సీనియర్ లెక్చరర్ వి.మధుకర్ రావు పాల్గొన్నారు.




## అడిషనల్ కమిషనర్‌గా ఎస్.కృష్ణారెడ్డి

**డిప్యూటీ కమిషనర్‌కు అదనపు బాధ్యతలు**

*పోచమ్మ మైదాన్, జులై 02, ప్రభాతవార్త*



గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ అనిసుర్ రషీద్ పదవి కాలం జూన్ 30న ముగిసి పదవి విరమణ పొందిన సంగతి తెలిసిందే. కాగా ఈ స్థానంలో జిడబ్ల్యుఎంసి కాశీబుగ్గ సర్కిల్ -1 డిప్యూటీ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎన్.కృష్ణారెడ్డికి అడిషనల్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం నుంచి మంగళవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## హరితహారం లక్ష్యాలను జూలై చివరికల్లా పూర్తిచేయాలి

**-జిల్లా అధనపు కలెక్టర్ లేనిన్‌వత్సవ్‌టోప్పో**

*బయ్యారం,జూలై2,ప్రభాతవార్త*



ఈ నెల చివరికల్లా హరితహారం లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సవ్‌టోప్పో అన్నారు. మంగళవారం బయ్యారం గ్రామపంచాయతీ, సంతులాల్ పోడ్ తండా గ్రామ పంచాయతీలను సందర్శించి రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. బయ్యారంలో ఉపాధిహామి పనుల పర్యవేక్షణలో భాగంగా వెజిటేబుల్ పాండాస్‌ను సందర్శించారు. అనంతరం సంతులాల్ పోడ్‌తండాలో గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను సందర్శించి పిల్లలతో ముఖాముఖిగా సంభాషించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, పంచాయతీ అధికారి రఘుపతిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు ఈజిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పలువురు పోలీసు అధికారులు బదిలీ

*వరంగల్,ప్రభాతవార్త:*

వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో 9 మంది ఇన్‌స్పెక్టర్లు, 5గురు ఎస్‌ఐలను వివిధ పోలీస్ స్టేషన్‌లకు బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు.

## దొంగ అరెస్టు

*వరంగల్,ప్రభాతవార్త:*

వరంగల్ పరిధిలో దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టు చేసి అతను నుండి 12 న్నర తులాల బంగారు ఆభరణాలు, 10 తులాల వెండి పట్టీలు, 2 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ నందిరాం తెలిపారు. నిందితున్ని తక్కువ సమయంలో పట్టుకున్న సీఐ మచ్చ శివకుమార్, ఎస్ఐ వెంకన్న, పోలీస్ సిబ్బందిని ఏసీపీ నందిరాం అభినందించారు.



# 107మంది విద్యార్థులకు.. ఇద్దరే ఉపాధ్యాయులు..!

- ఐదు తరగతులు..
నాలుగు గదులు..!!
- పదేళ్లుగా ఇద్దరు
ఉపాధ్యాయులతో
పాఠశాల నిర్వహణ
- జనగామ ఎంపీపీఎస్
వీవర్స్‌కాలనీ పాఠశాల దుస్థితి
- అధికారులూ.. పట్టింపేదీ..?!

*జనగామ టౌన్, జూలై 2 ప్రభాతవార్త :*



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చదువుకునేందుకు సకల సౌకర్యాలు, తరగతి గదులు, ఉపాధ్యాయులు అన్నీ ఉన్నాకూడా కొన్ని పాఠశాలల్లో చదువుకునేందుకు విద్యార్థులు వెనకడుగు వేస్తున్నారు.. కానీ 107మంది విద్యార్థిని విద్యార్థులకు గాను కేవలం ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే పదిసంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న దుస్థితి జనగామ జిల్లాకేంద్రంలోని ఎంపీపీఎస్ వీవర్స్ కాలనీ పాఠశాలలో నెలకొందని కాలనీ వాసులు, విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. జనగామ వీవర్స్ కాలనీలో ఎంపీపీఎస్ పాఠశాలలో 5వ తరగతి వరకు విద్యాబోధన చేస్తున్నా పాఠశాలలోని విద్యార్థులకు అందుబాటులో ఉన్నవి కేవలం 4గదులు మాత్రమేనని, అందులో ఒకటి స్టోర్ రూమ్‌గా వాడుకుంటూ దానినే తరగతి గదిగా నిర్వహించడం జరుగుతుంది. పాఠశాలలో ప్రస్తుతం 107మంది విద్యార్థిని విద్యార్థులు విద్యాబోధన చేస్తుండగా వారికి ఇద్దరే ఉపాధ్యాయులను అధికారులు కేటాయించడం, పదిసంవత్సరాలుగా ఇద్దరు ఉద్యోగులతో పాఠశాల నిర్వహణ జరుగుతుండడంతో పని ఒత్తిడి ఎక్కువై విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించలేకపోవడం బాధాకరం అని కాలనీవాసులు, విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. తక్షణమే విద్యాశాఖ నియమాల ప్రకారం 91ఆపైన ఉన్న విద్యార్థులు ఉన్న పాఠశాలలకు కనీసం నలుగురు ఉపాధ్యాయులను కేటాయించాలనే నియమాన్ని అనుసరించి వెంటనే స్థానిక ఎంపీపీఎస్ వీవర్స్ కాలనీ ప్రాథమిక పాఠశాలకు మరో ఇద్దరు శాశ్వత ఉపాధ్యాయులను నియమించాలని, తమ పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన, ఖచ్చితమైన విద్యను అందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. లేనియెడల తమ పిల్లల భవిష్యత్ దృష్ట్యా ఎలాంటి ముందడుగు వేయడానికైనా తాము సిద్ధంగా ఉన్నామని కాలనీవాసులు, విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గుర్రం భూలక్ష్మీ నాగరాజు, వై.కృష్ణ, అంబటి బాలరాజు, యాకస్వామి, కొండ శ్రీనివాస్, గర్దాస్ శేఖర్, తిరుమలేశ్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పుల, తరిగొప్పుల, లింగాలఘణపురం

## బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం

*రఘునాథపల్లి, జూలై 2 ప్రభాతవార్త :*



తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడానికి నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను తక్షణం అమలుపరచాలని కోరుతూ మండలకేంద్రంలో బీజెవైఎం మండల అధ్యక్షులు బోల్ల రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు మంగళవారం నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ యుగంధర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్ మాట్లాడుతూ గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో 1:1 క్రారం క్వాలీఫై చేయాలని, గ్రూప్2 గ్రూప్3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలని, 25వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలని, ప్రస్తుత డీఎస్సీ పరీక్ష తేదీలను పోస్ట్‌పోన్ చేసి నూతన తేదీలను ప్రకటించాలని, అన్ని నియమకాల్లో మహిళా అభ్యర్థులకు 33శాతం రిజర్వేషన్ కేటాయించలని, పోలీస్‌కానిస్టేబుల్ నియమకాల్లో అభ్యర్థులకు అన్యాయం చేస్తున్న జీవో నెం.46ను వెంటనే రద్దుచేయాలని, జాబ్ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మర్కాల వెంకటరెడ్డి, మడల ప్రధాన కార్యదర్శులు దైతల రంజిత్, సల్ల వాసుదేవరెడ్డి, యువమోర్చ జిల్లా ఉపాధ్యక్షులు గాదె ఉపేందర్, కార్యదర్శి బోల్ల అఖిల్, బీజేపీ మండల అధికార ప్రతినిధి తోట మహేష్, దీరావత్ కిషన్, చెవ్వరాజు, బాల్నె భిక్షపతి, ఉదయ్, రజనీకాంత్, యాకూబ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి, నిరుద్యోగుల సమస్యలపై ఏబీవీపీశాఖ నిరసన

*జనగామ టౌన్, జూలై 2 ప్రభాతవార్త :*



విద్యార్థి నిరుద్యోగుల సమస్యలపై జనగామ ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తంచేశారు. జనగామ జిల్లాకేంద్రంలోని చౌరస్తాలో డిగ్రీ కళాశాల విద్యార్థులతో కలిసి జనగామ ఏబీవీపీ శాఖ మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా జిల్లా కన్వీనర్ తోట హృతిక్‌సాయి మాట్లాడుతూ ప్రభుత్వం మారి ఏడునెలలు అయినప్పటికీ ఈ పాలనలో కూడా విద్యార్థి, నిరుద్యోగుల సమస్యలపై ఏ ఒక్కరోజుకూడా మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. మెగా డీఎస్సీ వేస్తామని మాటల పేరుతోనే కోటలు కడుతున్నారన్నారు. అలాగే రెండులక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఎప్పుడు విడుదలవుతాయని, ఎందరో నిరుద్యోగులు కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారన్నారు. ఈ యొక్క నిరుద్యోగ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఖాళీగా ఉన్న 25వేల పోస్టులతో మెగా డీఎస్సీని వెంటనే ప్రకటించాలని, అలాగే 2లక్షల ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. యుపీఎస్సీ తరహాలో జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని, గ్రూప్-2, గ్రూప్-3 పోస్టుల భర్తీలను పెంచాలని ఏబీవీపీ శాఖ తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనియెడల రాబోయే రోజుల్లో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంటుపల్లి కార్తిక్, దొంగని వంశీ, దేవులపల్లి నితీష్, హర్షవర్ధన్, ఉదయ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల సమస్య పరిష్కారంకోసం తహసీల్దార్‌కు బీజేవైఎం వినతి

*పాలకుర్తి, జూలై 2 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో బీజెవైఎం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మంగళవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌కు నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని బీజేవైఎం నాయకులు రాణాప్రతాప్‌చారి, గోనె అమరేందర్, పూజారి మహేష్ వినతిపత్రం అందచేశారు. అనంతరం బీజేవైఎం నాయకులు రాణాప్రతాప్‌చారి, గోనె అమరేందర్, పూజారి మహేష్ మాట్లాడుతూ గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో 1:1 క్రారం క్వాలీఫై చేయాలని, గ్రూప్2 గ్రూప్3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలని, 25వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలని, ప్రస్తుత డీఎస్సీ పరీక్ష తేదీలను పోస్ట్‌పోన్ చేసి నూతన తేదీలను ప్రకటించాలని, అన్ని నియమకాల్లో మహిళా అభ్యర్థులకు 33శాతం రిజర్వేషన్ కేటాయించలని, పోలీస్‌కానిస్టేబుల్ నియమకాల్లో అభ్యర్థులకు అన్యాయం చేస్తున్న జీవో నెం.46ను వెంటనే రద్దుచేయాలని, జాబ్ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దుంపల సంపత్, జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో సర్పంచ్, ఎంపీటీసీలకు ఘనసన్మానం

*రఘునాథపల్లి, జూలై 2 ప్రభాతవార్త :*



మండలంలోని అశ్వరావుపల్లి గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు తురుగొండ స్వామి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు ఎంపీటీసీ దేవరెడ్డి మాజీసర్పంచ్ తూముకుంట సురేందర్‌రెడ్డిని మంగళవారం ఘనంగా సన్మానించారు. మాజీ మార్కెట్ వైస్‌చైర్మన్ నామాల బుచ్చయ్య, మాజీ ఎంపీపీ దాసరి అనిత, నిమ్మ రాంరెడ్డి, కుర్ర రాజు, అంబటి రాజమౌళి, సుల్తాన్ వీరారెడ్డి, గారురాగుల వెంకటరెడ్డి, కుర్ర పర్శరాములు, ఎండి.ఖాజాపాషా, గాజుల రామయ్య, జులూరి వేణు, తోటకూరి రాజు, పర్శరాములు, గరాములు, ఎల్లస్వామి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఫోటోస్టూడియో యూనియన్ ఏకగ్రీవ ఎన్నిక

*పాలకుర్తి, జూలై 2 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఫోటోస్టూడియో యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రాపోలు రాంబాబు, ఉపాధ్యక్షుడిగా గుడికందుల నరేష్, కార్యదర్శిగా గజ్జిరాజు, సహాయ కార్యదర్శిగా అశోక్, కోశాధికారిగా బాబులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# రాయల్ సొసైటీ ఆఫ్ బయాలజి మెంబర్‌గా ఎన్నిక

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 2 ప్రభాతవార్త :*

లండన్‌లోని ప్రతిష్టాత్మక రాయల్ సొసైటీ ఆఫ్ బయాలజీ కు డాక్టర్ మామిడాల ఇస్తారి మెంబర్‌గా ఎన్నికయ్యారు. ఈ మేరకు రాయల్ సొసైటీ ఆఫ్ బయాలజీ, లండన్ నుంచి ఈ మెయిల్ ద్వారా సమాచారం వచ్చిందని డాక్టర్ ఇస్తారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా బయాలజీ విభాగంలో పరిశోధనలు గావించే ప్రొఫెసర్లు దీనికి మెంబర్లుగా ఎన్నికవుతారు. కాకతీయ యూనివర్సిటీ జంతుశాస్త్ర విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఇస్తారి రాయల్ సొసైటీ ఆఫ్ బయాలజీ సభ్యునిగా ఎన్నికవడంతో వర్సిటీ ప్రొఫెసర్లు పలువురు ఆయనను అభినందించారు. డాక్టర్ ఇస్తారి ఇప్పటికే వందకు పైగా పరిశోధన పత్రాలను ప్రచురించారు. నేచర్ సైంటిఫిక్ రిపోర్ట్స్ లాంటి అంతర్జాతీయ జర్నల్స్‌లోకూడా గతంలో డాక్టర్ ఇస్తారి పరిశోధన పత్రాలు



ప్రచురించారు. ఇటీవల రెండు పేటెంట్‌లుకూడా పొందినట్లు తెలిపారు. ఇప్పటివరకు పదిమంది విద్యార్థులు డాక్టర్ ఇస్తారి వద్ద పీహెచ్‌డీ పూర్తిచేశారు. అమెరికాలో సీవీ.రామన్ ఫెలోషిప్ ద్వారా పీడీఎఫ్‌కూడా పూర్తిచేశారు. చైనా, స్పెయిన్, మలేషియా, సింగపూర్ లాంటి దేశాల్లోని వివిధ యూనివర్సిటీలో పరిశోధన పత్రాలను ప్రచురించారు. ఈసందర్భంగా డాక్టర్ ఇస్తారీని పలువురు అభినందించారు.

# కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి

నర్సంపేట, జూలై 2, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్ రావు మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ల బదిలీలలో భాగంగా వరంగల్ జిల్లాకు చెందిన నూతనంగా విచ్చేసిన కలెక్టర్ సత్య శారదాదేవిని కాంగ్రెస్ ప్రతినిధులతో కలిసి వారు కలవడం జరిగింది.ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి పనులపై,ప్రభుత్వం అందిస్తున్న నిధుల వినియోగంపై ప్రజా సంక్షేమం కోసం అధికారులు చూపవలసిన చొరవపై చర్చిస్తూ,అధికారులు ప్రజలకు అందిచాల్సిన



విధుల నిర్వహణపై, నియోజకవర్గ అభివృద్ధిలో నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచనలతో అధికారులకు ప్రతి అడుగులో తోడుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఇస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పిలుపులను విజయవంతం చేయుటకు అధికారులకు సహకరిస్తూ కలిసి ముందుకు నడుస్తామని, నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు తోడ్పాటును ఎక్కువగా అందించాలని, నర్సంపేట నియోజకవర్గ ప్రజల సమస్యల దృష్ట్యా వెంటనే స్పందించాలని వరంగల్ జిల్లా కలెక్టర్‌ను వారు కోరారు.కలెక్టర్‌ను కలిసిన వారిలో నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దండెం రతన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,

## విశ్వనాథం చిత్రపటానికి నివాళులర్పించిన సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు

నర్సంపేట, జూలై 2, ప్రభాతవార్త



నర్సంపేటలోని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో మంగళవారం విశ్వనాథం అన్న చిత్రపటానికి సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు నివాళులర్పించారు.ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్ ఏఐకెఎంఎస్ డివిజన్ అధ్యక్షులు గట్టి కృష్ణ మాట్లాడుతూ,విశ్వనాథం అన్న గత 40 సంవత్సరాలుగా న్యూ డెమోక్రసీ పార్టీలో క్రియాశీలకంగా పని చేశారన్నారు.రైతుల హక్కుల కోసం పోడు భూముల కోసం రైతుల కూలీరేట్ల కోసం కూలీల కోసం చివరికి కార్మిక హక్కుల కోసం తను నిర్విరామంగా కృషి చేశారు.తనకు షుగర్ వల్ల తన ఆరోగ్యం గత కొంతకాలంగా క్షీణించడం జరిగిందన్నారు.అయినా తగు జాగ్రత్తలు తీసుకుంటూ పార్టీలో కష్టపడుతూ ప్రజల కోసం పని చేస్తూనే ఉన్నారన్నారు.నీతి నిజాయితీకి పట్టం కట్టారు.జీవితాన్ని మొత్తం ప్రజల కోసం పార్టీలో పని చేశారన్నారు.చివరకు తన గుండెపోటుతో అకాల మరణం చెందారన్నారు.విశ్వనాథం లేకపోవడం పార్టీకి వారి కుటుంబానికి తీరనిలోటు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతని ఎల్‌వి అన్నకు సంతాపాన్ని తెలియజేస్తూ జోహార్లు అర్పిస్తున్నామన్నారు. పిడిఎస్‌యు డివిజన్ కార్యదర్శి గుర్రం అజయ్, పార్టీ నాయకులు అభి భద్రాజీ, ఎల్లన్న, కుమార్, పాష, మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## అధిక ధరలకు పుస్తకాలు విక్రయిస్తున్న న్యూ విజన్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

నర్సంపేట, జూలై 2, ప్రభాతవార్త



అధిక ధరలకు పుస్తకాలు,స్కూల్ డ్రెస్సులు విక్రయిస్తున్న న్యూ విజన్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్, ఏబిఎస్ఎఫ్, పిడిఎస్‌యు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు దీడ్డి పార్థసారథి, ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మాట్లాడుతూ లక్నపల్లి గ్రామ శివారులోని ఉన్న న్యూ విజన్ ప్రైవేట్ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలను ఉపయోగిస్తూ ప్రవేట్ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్, స్కూల్ డ్రెస్సులు, టై బెల్టులు విక్రయించవద్దని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని జిల్లా విద్యాశాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ దానికి భిన్నంగా వరంగల్ జిల్లాలోని నర్సంపేట మండలం పరిధిలోని లక్నపెల్లి న్యూ విజన్ ప్రైవేట్ పాఠశాలలో అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు,నోట్స్ బుక్స్,టై బెల్టులు విక్రవిస్తూ తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలె చేస్తున్నారని అన్నారు.ఇట్టి విషయంపై సంబంధిత విద్య శాఖ అధికారికి భరత్, శ్రావణ్‌ను స్కూల్‌కు పంపించి స్కూల్ ప్రాంగణంలో పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని అన్నారు.అనంతరం ప్రవేట్ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ భద్రపరచిన రూమును సీజ్ చేశారు.ఈ కార్యక్రమంలో స్టాలిన్, నరేష్, ప్రశాంత్, వినయ్, శ్రీకాంత్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

నర్సంపేట, జూలై 2, ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు దిడ్డి పార్థసారథి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వ విద్యాసంస్థల్లో సరైన మౌలిక వసతులు లేక విద్యార్థులు ప్రైవేట్ విద్యా వ్యవస్థ వైపు చూసే పరిస్థితులు ఉన్నాయని ప్రభుత్వ పాఠశాలలో ఇప్పటివరకు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్‌లు విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.గత ప్రభుత్వాల వల్ల ప్రభుత్వ విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టిపోయిందని ఈ ప్రభుత్వంలో ప్రభుత్వ అధికారులు ఎప్పటికప్పుడు ప్రభుత్వ పాఠశాల సందర్శించాలని ప్రభుత్వ విద్యాసంస్థల్లో అన్ని పాఠ్యపుస్తకాలకు ఉపాధ్యాయులను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వరంగల్ జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు అన్నింటిని అధికారులతో సమీక్ష నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నర్సంపేట పట్టణ నాయకులు పాలక పవన్, అజయ్, పాలక లవన్ కుమార్ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన రంజిత్ రెడ్డి

నెక్కొండ, జూలై 2, ప్రభాతవార్త



నెక్కొండ పట్టణానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు బూర్గు నరేష్ తల్లి పద్మ అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహాంపై పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కాంగ్రెస్ నాయకులు ఈదునూరి సాయికృష్ణ, కుసుమ చెన్నకేశవులు, పోలిశెట్టి భాను ప్రకాష్, కెడి సుబ్బారెడ్డి, ఈదునూరి ప్రభాకర్, బెజ్జంకి వెంకన్న, కక్కెర్ల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోస్టర్ తయారీలో ఉప్పరపల్లి పాఠశాల విద్యార్థిని ప్రతిభ

చెన్నారావుపేట, జూలై 2, ప్రభాతవార్త



మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని మరోసారి జిల్లా పోటీల్లో ప్రతిభ చాటుకున్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలలో భాగంగా తెలంగాణ నేషనల్ గ్రీన్ కాప్స్(ఎన్జీసి) మరియు వరంగల్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఎనిమిది, తొమ్మిది తరగతి విద్యార్థులకు వరంగల్ శంభునిపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోస్టర్ తయారీ పోటీలో పాఠశాల విద్యార్థి దాక్షాయణి తృతీయ స్థానం సంపాదించింది.ఈ సందర్భంగా విద్యార్థి దాక్షాయణి అలాగే గైడ్ టీచర్ గజవెల్లి సందర్‌లను జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి ప్రశంసా పత్రం మెమెంటోతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్, శంభునిపేట స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శారదాభాయి పాల్గొనగా అభినందన కార్యక్రమంలో హెచ్ఎం జయతో పాటు ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్ కుమార్, బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, కె.మాధవి, మొగిలి, రమాదేవి, వర్దెల్లి సతీష్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర పాల్గొన్నారు.

## గీతకార్మికునికి తీవ్ర గాయాలు

దుగ్గొండి, జూలై 2, ప్రభాతవార్త




ప్రమాదవశాత్తు గీతకార్మికునికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని చలపర్తి గ్రామంలో మంగళవారం సాయంత్రం జరిగింది. ఇదే గ్రామానికి చెందిన అనగోని వెంకటరామ్‌నర్సయ్య అనే గీతకార్మికుడు రోజువారిగా తాటివనంకు వెళ్లి తాడిచెట్టు ఎక్కి గెలగీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారీ తాడిచెట్టుపై నుండి క్రింద పడ్డారన్నారు. కాలుకు, చేయికి, తలకు తీవ్ర గాయాలయ్యాయన్నారు. చుట్టు పక్కల వారు గమణించి తాటివనంలోకి వెళ్లి గాయాల పాలైన గీతాకార్మికున్ని వెంటనే చికిత్స నిమిత్తం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరళించారు. గీత కార్మికున్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఇన్చార్జి ఎంపీడీవోగా దయాకర్

చెన్నారావుపేట, జూలై 2, ప్రభాతవార్త

చెన్నారావుపేట, మండల ఇన్చార్జి ఎంపీడీవోగా జి.దయాకర్ నియమితులయ్యారు.ఇక్కడ ఎంపీడీవోగా పని చేసిన గోవిందరావు జూన్ 30న పదవి విరమణ చేశారు.దీంతో ఇదే కార్యాలయంలో సూపరింటెంట్‌గా విధులు నిర్వహిస్తున్న జి.దయాకర్‌కు ఇన్చార్జి ఎంపీడీవోగా బాధ్యతలు అప్పగిస్తూ మంగళవారం జిల్లా పరిషత్ సీఈవో ఆదేశాలే జారీ చేశారు.దీంతో దయాకర్ ఇన్చార్జి ఎంపిడివోగా బాధ్యతలు చేపట్టారు.కాగా మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు శుభాకాంక్షలు తెలిపారు.



# పరకాల ప్రగతిపై ఎమ్మెల్యే రేవూరి ఫోకస్

**-నిత్యం ప్రజలతోనే**

**-క్యాంపు కార్యాలయంలో, స్వగృహంలో ప్రజాదర్బార్**

**-పరిపాలనలో తనదైన ముద్ర వేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి**

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*

తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టిన హస్తం పార్టీ ప్రజా పరిపాలనను అందిస్తామని ఎన్నికల ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజల సమస్యలు తెలుసుకొని ప్రజలకు చేరువ అవ్వడానికి సచివలయంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రజా దర్భార్‌పేరుతో ప్రజ సమస్యలను తెలుసుకుంటున్న విషయం తెలసిందే. అదే తరహాలో పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి పరకాల ప్రగతిపై దృష్టి సారించారు. నియోజకవర్గ అభివృద్ధే ద్యేయంగా ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ప్రజా దర్బార్ పేరుతో హన్మకొండ భవాని నగర్‌లోని తన స్వగృహంలో, పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిత్యం కార్యకర్తలను కలుస్తూ



గ్రామాల వారిగా సమస్యలు తెలుసుకుంటూ కార్యకర్తల వ్యక్తిగత సమస్యలను తెలుసుకుంటూ అధికారులతో ఫోన్‌ల ద్వారా మాట్లాడుతూ సమస్యలను పరిష్కరిస్తూ సంక్షేమం అభివృద్ధిపై ఎమ్మెల్యే రేవూరి దూకుడు పెంచారు. సామాన్య కార్యకర్తలతో సైతం ఇంటరాక్ట్ అవుతూ ప్రతి రోజు బిజీ బిజీగా ప్రజా సమస్యలను వింటూ పరకాల నియోజకవర్గంలో తనదైన ముద్ర వేస్తున్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలోనే సీనియర్ శాసన సభ్యులుగా పేరున్న రేవూరి ప్రకాష్‌రెడ్డి గతంలో నర్సంపేట నియోజకవర్గం నుండి మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి నర్సంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచాడనే పేరు నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మార్కు



చూపించాడు. కాగా నాడు తెలుగుదేశం పార్టీలో నేటి తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా, ఒక సీనియర్ నేతగా సత్సంబందాలు కలిగి ఉండటంతో కేవలం ఎన్నికలకు 18 రోజుల ముందే సీఎం రేవంత్‌రెడ్డి, రేవూరి ప్రకాష్‌రెడ్డిని పిలిచి పరకాల టికెట్ కేటాయించిన విషయం తెలిసిందే. కాగా అనూహ్యాంగా బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిపై ఘన విజయం సాధించి పరకాలలో మరో చరిత్ర సృష్టించాడు. సౌమ్యుడిగా, నిజాయితీ పరుడిగా కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడటమే కాకుండా పార్టీకి నిబద్ధతతో పనిచేస్తాడనే మంచి పేరున్న ఎమ్మెల్యే రేవూరికి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ పార్లమెంట్ స్థానానికి ఎన్నికల ఇంచార్జిగా నియమించారు. ఏడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలను, నేతలను సమన్వయం చేస్తూ ఎంపి కడియం కావ్య గెలుపులో ప్రముఖ పాత్ర పోషించారని టాక్ కాంగ్రెస్ పార్టీలో భలంగా ఉంది. పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్దే ద్యేయంగా ప్రతి గ్రామ కమిటీలను పిలిపించుకొని గ్రామానికి ఏది సత్వర పనులు ఏమి అవసరమో మూడు పనులను ప్రతిపాదించాలని అందులో ఏ పని మొదటి ప్రాధాన్యతో గుర్తించి నిదులు కేటాయిస్తాని దశల వారిగా గ్రామాల అభివృద్ధికి పాటుపడుతానని గ్రామ ప్రజలకు భరోసానివ్వడంతో పాటు తనను నమ్ముకున్న కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుతానని ధైర్యాన్ని ఇస్తూ ఒక ప్రణాళిక ఒద్దంగా నియోజకవర్గంలో కలియ తిరుగుతూ పరకాల అభివృద్ధికి బాటలు వేస్తున్నాడు. అందులో భాగంగానే సంగెం, గీసుగొండ మండల పరిధిలోని మెగా టెక్స్‌టైల్ పరిశ్రమలో అపరిశ్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించడానికి నూతన పరిశ్రమలను ఆహ్వానించడానికి భూములు కోల్పోయిన అన్నదాతలను ఆదుకోవాడానికి స్థానికులకే పరిశ్రమలలో ఉద్యోగాలు కల్పించడానికి భూములు కోల్పోయిన మధ్యతరగతి కుటుంబాలకు ఇండ్ల స్థలాల కేటాయింపు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిర్మించి ఇస్తామని సంగెం, గీసుగొండ మండలాల రైతు బాధితులను ఆదుకోవడానికి ఇటీవలనే సీఎం రేవంత్‌రెడ్డిని టెక్స్‌టైల్ పరిశ్రమను పరిశీలించడానికి ఆహ్వానించి అన్నదాతలకు భరోసా కల్పించాడనే టాక్ నియోజకవర్గ ప్రజల్లో బలంగా వినపడుతుంది.

-పరకాల కాంగ్రెస్‌లో గ్రూపుల కట్టిన నేతలను పిలిపించుకొని తనదైన శైలిలో వార్నింగ్‌లు ఇస్తూ ప్రజల మధ్యనే ఉండాలని గ్రూప్ రాజకీయాలు చేస్తే సహించేది లేదని మండల నేతలకు సూచనలిస్తూ అక్రమాలు, భూకబ్జాలు, కార్యకర్తలను ఇబ్బంది పెట్టే కార్యక్రమాలు చేస్తే సహించేది లేదని ముక్కుసూటిగా నేతలను హెచ్చరిస్తూనే నియోజకవర్గంలోని



గ్రామాలను విజిట్ చేస్తూ అభివృద్ధిపై ఫోకస్ పెట్టారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలోనే పరకాల నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే రేవూరి ముందుకు సాగుతున్నారన్న టాక్ ఉమ్మడి వరంగల్ జిల్లాలో బలంగా వినిపిస్తుంది. నియోజకవర్గానికి అధిక నిధులు కేటాయించే విధంగా సీఎం రేవంత్‌రెడ్డిని ఒప్పించి పరకాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా ఎమ్మెల్యే రేవూరి అడుగులు వేస్తున్నారు. కాంగ్రెస్ అదిష్టానం సైతం ఎమ్మెల్యే రేవూరి పనితీరుపై ప్రశంసలు కురిపిస్తుందన్న టాక్ వినపడుతుంది. సీఎం రేవంత్‌రెడ్డి సైతం ఎమ్మెల్యే రేవూరి అభినందించడం గమనార్హం.

## జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యులకు సన్మానం

*సారపాక, ప్రభాతవార్త :*

ఐటీసీ అనుబంధ సంస్థ అయిన రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర సారపాక నందు జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలో పేరొందిన పలువురు వైద్యులను మంగళవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గం తరుపున ప్రెసిడెంట్‌గా ఎన్నుకోబడిన జీడీవీ ఎడి నాయుడు, సెక్రటరి సాయిరాం తదితరుల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ప్రముఖ వైద్యులు డా.మోహన్‌రావు, డా.రాజశేఖర్, డా.పవన్‌కుమార్, డా.రామకృష్ణ, ఐటీసీ డాక్టర్‌లు డా.విజయ్ కుముకి, డా.నిఖిల్, డా.అమృత సింధులను సన్మానించారు. కార్యక్రమంలో కే.రాంబాబు, కే.రవికుమార్, చెంగల్‌రావు, పుపుల్ల కుముద్, మంగి చంద్రశేఖర్, శివరామకృష్ణ, రో.ప్రతాప్, జీ.చాంగ్, భాషా, రా.గొల్లపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వర్క్ ఇన్‌స్పెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పవన్‌కుమార్

*కార్పొరేషన్, జులై 2, ప్రభాతవార్త:*

వర్క్ ఇన్‌స్పెక్టర్ల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఖమ్మం నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగంలో వర్క్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న గుడిబండ్ల పవన్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. హైద్రాబాద్‌లోని ఇందిరాపార్కులో ఆదివారం తెలంగాణ రాష్ట్రంలో నగరపాలక సంస్థలు, పురపాలికలు, నగర పంచాయితీల్లో పనిచేస్తున్న వివిధ జిల్లాలకు చెందిన వర్క్ ఇన్‌స్పెక్టర్లు, రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించి తొలి కార్యక్రమాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గంలో ఖమ్మం నగర పాలక సంస్థ నుంచి ఇన్‌స్పెక్టర్ గుడిబండ్ల పవన్‌కుమార్‌ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. పవన్‌కుమార్‌తో పాటు ఖమ్మం నగర పాలక సంస్థలో ఇన్‌స్పెక్టర్లుగా పనిచేస్తున్న గడ్డమణుగు శ్రీనివాసరావు, వేముల శ్రీకాంత్‌ఉ ఉమ్మడి ఖమ్మంజిల్లా ఈసి సభ్యులుగా ఎన్నుకున్నారు.



## ప్రభుత్వ హాస్పిటల్‌లో 24గంటలు సిబ్బందిని ఏర్పాటు చేయాలి

**ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్‌కు సిపిఐ వినతి**

*ఖమ్మం,జులై 2, ప్రభాతవార్త:*

ప్రభుత్వ ఆసుపత్రిలో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా 24గంటలపాటు సిబ్బందిని రోగులకు అందుబాటులో ఉంచాలని అందుకు అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో సూపర్టెంట్‌కు వినతిపత్రం సమర్పించారు. వాతావరణం మార్పువల్ల వచ్చే అంటు వ్యాదులు విషజ్వరాలకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం సందర్భంగా సూచించారు. బెడ్స్ లేక పెషెంట్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గతంలో ఒక బెడ్ మీద ముగ్గురిని ఉంచి చికిత్స అందించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. టెస్టులు రాత్రిపూట కూడా టెస్టు చేయాల్సిన అవసరం ఉందని, టెస్టులకు బయట రాయకుండా మొత్తం గవర్నమెంట్ హాస్పిటల్‌లోనే టెస్టులు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి సాంబశివారెడ్డి, 3టౌన్ ఏరియా కార్యదర్శి నూనె శశిధర్, జ్వాలా, నరసింహారావు, ముజంమేల్, నిజాంపేట్ యాకుబ్, రవీందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు మహాజన సభను విజయవంతం చేయాలి

**సహకార సంఘం అధ్యక్షులు రవిశేఖర్ వర్మ**

*పినపాక, జులై 02, ప్రభాతవార్త*

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పినపాక పరిధిలో గల రైతులు బుధవారం మధ్యాహనం 2 గంటలకు మండల కేంద్రంలో గల రైతు వేదికలో జరగనున్న రైతు భరోసా అత్యవసర మహాజన సభలో అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సంఘం అధ్యక్షులు రవి శేఖర్ వర్మ కోరారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం సంఘం కార్యాలయంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలు గురించి సలహాలు, సూచనలు తెలియజేయాలని ఆయన కోరారు. సమావేశంలో రైతులు అందించిన సూచనలు, సలహాలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం వల్ల రైతులకు ప్రభుత్వం నుంచి మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంఘం పరిధిలోని రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొని వారి అమూల్యమైన సలహాలు, సూచనలు అందించాలని కోరారు.

## ఈ నెల 4న మొరంపల్లి బంజర సంత పాట

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

ఈ నెల 4న మోరంపల్లి బంజర గ్రామపంచాయతీ నందు సంత పాట నిర్వహించడం జరుగుతుందని మోరంపల్లి బంజర గ్రామపంచాయతీ కార్యదర్శి భవాని అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ .. గురువారం ఉదయం 11 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయం నందు డీఎల్‌పీవో సుదీప్ అధ్యక్షుడు ప్రత్యేక అధికారి జములారెడ్డి ఆధ్వర్యంలో బహిరంగ వేలంపాట నిర్వహించడం జరుగుతుందని అన్నారు వేలంపాటలో పాల్గొను వారు గ్రామపంచాయతీకు ఏ విధమైన బకాయిలు ఉండకూడదన్నారు. కాల పరిమితి ఈ నెల 5 నుంచి 31 మార్చి 2025 వరకు ఉంటుందన్నారు. పాట సమయంలో రూ.1లక్ష డిపాజిట్ కట్టాలన్నారు.

## మణుగూరు మున్సిపాలిటీని గ్రామపంచాయతీలుగా మార్చాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయంకు సీపీఐ నాయకుల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 2 :*

మణుగూరు మున్సిపాలిటీని రద్దుచేసి గ్రామపంచాయతీలుగా మార్చాలని కోరుతూ మంగళవారం సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాయలం ప్రజాభవన్‌లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మున్నా లక్ష్మీకుమారి, దుర్గ్యాల సుధాకర్, ఆర్.లక్ష్మీనారాయణ, సర్వర్, కుటుంబరావు, భిక్షం, జీవీ, వీరయ్య, రమేష్, కోటేశ్వరరావు, ప్రసాద్, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్లకు ఘనసన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 2 :*

మణుగూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రముఖ డాక్టర్లందరినీ ఘనంగా సన్మానించినట్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షులు సత్యప్రకాష్ మంగళవారం తెలిపారు. మణుగూరు పట్టణంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ జి.కోటేశ్వరరావు, డాక్టర్ సునీల్, డాక్టర్ జయశ్రీ, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ శశిధర్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ వీరశేఖర్‌లను సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ పాస్ట్‌ప్రెసిడెంట్ గాజుల పూర్ణచందర్‌రావు, గాజుల రమేష్‌కుమార్, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, కముజు చంద్రమోహన్, డాక్టర్ దుస్సా సమ్మయ్య, చింతపల్లి శ్రీరాములు, భూక్యా ప్రసాద్, మీరాహుస్సేన్, ఎం.శ్రీనివాస్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సీత్ల పండుగను ఒకేరోజు జరుపుకోవాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూలై2,(ప్రభాతవార్త

ఈ నెల 9న సీత్ల పండుగను ఒకేరోజు జరుపుకొని జాతీయ ఐక్యతను చాటాలని డాక్టర్ నెహ్రూనాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కార్తీక్ హాస్పిటల్‌లో సేవాలాల్ సేన రాష్ట్ర కోఆర్డినేటర్ సేవాలాల్ వెంకన్ననాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గోర్ బంజారుల పవిత్రమైన మొదటి పండుగ సీత్లాపండుగను ఒకేసారి నిర్వహించాలని గత పది సంవత్సరాలుగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు, గోర్ బంజార ప్రజలు ఇట్టి విషయాన్ని తమతమ



తండాల్లో తెలియజేసి ఒకేసారి జరుపుకునే విధంగా కృషిచేయాలన్నారు. తద్వారా ప్రభుత్వం నుండి సెలవుదినం కోరే అవకాశం ఉంటుందన్నారు. ఈ పండుగ ముఖ్య ఉద్దేశం పశుసంపద బాగుండాలని, వర్షాలు సమృద్ధిగా కురువాలని, పాడిపంటలు బాగా పండాలని, పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా కాపాడాలని ఏడుగురు వన దేవతలను ప్రతిష్టించి కొలిచే పవిత్రమైనది సీత్లాపండుగ అన్నారు. ఈ కార్యక్రమంలో మోతీలాల్‌నాయక్, నందులాల్‌నాయక్, లకావత్ పద్మాబాయి, స్రవంతిమోహన్ నాయక్, లక్ష్మీబాయి, దేవి, పూజాబాయి, రాములునాయక్, భద్రునాయక్, జేతురాంనాయక్, బాలునాయక్, రాంబాబు నాయక్, శ్రీనునాయక్, రెడ్యానాయక్, వెంకన్న నాయక్, సుమన్‌నాయక్ పాల్గొన్నారు.



## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## కానిస్టేబుల్ పాపారావు కుటుంబానికి పోలీస్‌ల చేయూత

మహబూబాబాద్,జూలై2,(ప్రభాతవార్త



ఇటీవల జిల్లాలోని గూడూరులో లారీ ప్రమాదంలో మరణించిన ధనసరి పాపారావుకు తన తోటి 2018బ్యాచ్‌కు చెందిన పోలీస్ సిబ్బంది అంతా కలిసి రూ.2.25లక్షలు విరాళాలు సేకరించి ఆ కుటుంబానికి ఆర్థికవంతుగా భరోసా కల్పించారు. వారు సేకరించిన డబ్బును పాపారావు పిల్లల పేరు మీద పోస్ట్‌ఆఫీస్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. ఈ మేరకు మంగళవారం సంబంధిత ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్‌ను జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అధనపు ఎస్పి జోగులు చెన్నయ్య, ఏఆర్ డిఎస్పి శ్రీనివాస్, 2018బ్యాచ్‌కు చెందిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

బయ్యారం,జూలై2,(ప్రభాతవార్త



జిల్లాలో ని బయ్యా రం మండలంలోని ఉప్పల పాడు పంచాయతీ పరిధి లోని లక్ష్మీనర్సి ంహపురం గ్రామ సమీప ంలో ఎస్సీ కాలనీకి చెందిన వంగూరి మురళి(25) అనుమానాస్పద స్థితిలో ఉరివేసుకొని మృతిచెందాడు. మృతుడు నాలుగైదు రోజుల క్రితం మృత్యువాత పడినట్లు స్థానికులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు ముత్యాలమ్మగూడెంలో ట్రాక్టర్ డ్రైవర్‌గా విధులు నిర్వహించేవాడని గత ఐదు రోజులుగా ఇంటికి రాకుండా కనిపించకపోవడంతో మంగళవారం చుట్టుప్రక్కల వెతకగా ఓ చెట్టుకు ఉరివేసుకొని దుర్వాసనతో మృతుడు గుర్తుపట్టలేని స్థితిలో ఉన్నాడు. మృతుని తల్లి మరణించిన వ్యక్తి తన కుమారుడేనని నిర్ధారణ చేసింది. తమ కుమారుడు ఆత్మహత్య చేసుకునేంత పిరికివాడు కాదని, ఎవరో కావాలనే చంపి ఆత్మహత్యగా చిత్రీకరించారని అనుమానం వ్యక్తం చేశారు. దీనిపై స్థానిక పోలీసులకు పిర్యాదు చేయడంతో పిర్యాదు మేరకు సిఐ రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బయ్యారంలో హెల్త్‌క్యాంపు

బయ్యారం,జూలై2,(ప్రభాతవార్త



గ్రామపంచాయతీ పరిధిలోని గంగబజార్‌లో మంగళవారం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి జ్వరాలతో ఇబ్బంది పడుతున్న పెషంట్లకు రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు చేసి తగు జాగ్రత్తలు, సూచనలు, సీజన్‌లో ప్రబలే వ్యాదులపై అవగాహనకార్యక్రమం చేపట్టారు. ఇంటింటికి తిరిగి రోగులకు మందులు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలన్నారు. ఇంటి చుట్టుప్రక్కల చెత్తచెదారం లేకుండా చూడాలని, మురుగు నీరు నిల్వ ఉన్నచోట ఆయిల్‌బాల్స్ వేయాలన్నారు. అదేవిధంగా వ్యక్తిగత పరిశుభ్రత పట్టించనప్పుడే ఆరోగ్యంగా ఉండగలుగుతారన్నారు. సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు బి.బూలి, జె.అచ్చమ్మ, ఆశావర్కర్లు కళావతి, మాధవిలత, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య వర్ధంతి సభను జయప్రదం చేయాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూలై2,(ప్రభాతవార్త

దొడ్డి కొమురయ్య వర్ధంతిని పురస్కరించుకొని ఈ నెల 4న ఖమ్మంలో జరిగే సదస్సులో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసి డివిజన్ కార్యదర్శి హలావత్ లింగన్న పిలుపునిచ్చారు. మంగళవారం సంబందిత గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విప్లవకారుల ఐక్యతే లక్ష్యంగా రెండు న్యూడెమోక్రసి పార్టీలు ఉమ్మడిగా జరుపుతున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.కె బాబన్న, యాస వెంకటనారాయణ, సామ పాపయ్య, నున్న ఉపేందర్, లక్ష్మణరావు, కోబాల్, యాకుబి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ పట్టించుకొని కార్యదర్శి

-అయ్యగారిపల్లిలో పడకేసిన పనులు

కురవి,జూలై2,(ప్రభాతవార్త



మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో రోజువారి పనులు జరుగకపోవడంతో గ్రామంలో చెత్తాచెదారం పేరుకపోయిందని పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం వల్లే చెత్తచెదారం పేరుకపోయిందని సిపిఐ మండల కార్యదర్శి బుర్ర సమ్మయ్య ఆరోపించారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో త్రాగునీరు అందించకుండా, సైడ్ కాలువలో శుభ్రంచేయించుకుండా, రోడ్లలో చెత్త పేరుకపోయినా తీసే నాదుడే లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీదిలైట్లు వెలుగకపోవడంతో గ్రామం అంధకారంలో ఉంటుందని గ్రామ కార్యదర్శికి అనేక సార్లు పిర్యాదు చేసినా ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే అధికారులు స్పందించి పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకొని రోజువారి పనులు సక్రమంగా జరిగేలా చూడాలని కోరారు. గురవయ్య, యాకయ్య, వెంకన్న, మధుసూదన్‌రెడ్డి, పిచ్చయ్య, చంద్రయ్య, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలి

గార్ల, జూలై2 (ప్రభాతవార్త:



వర్షాకాలం ప్రారంభమైనందున గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అంబరిష్ అన్నారు. మండల పరిధి ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మంగళవారం వైద్యఆరోగ్యశాఖ అధికారులు, వైద్యసిబ్బందికి ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని అవగాహన కల్పిస్తు పలు సూచనలు చేశారు. గ్రామాలలో వానాకాలంలో తీసుకోవాల్సి న జాగ్రత్త చర్యలపై గ్రామస్తులకు అవగాహన కల్పించాలని, ఇంటి ఆవరణంలో నీరునిల్వ లేకుండా ఇంటింటికి తిరిగి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేవిధంగా చూడాలని, శానిటేషన్ చేయాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ఎస్సి బాలుర, బాలికల వసతి గృహాలను సందర్శించి చుట్టు పరిసరాలను శుభ్రంగా ఉండేవిధంగా చూసుకోవాలని, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై తీసుకోవాల్సి న జాగ్రత్తలను సిబ్బందికి పలుసూచనలు చేశారు. ఈకార్యక్రమంలో ప్రోగ్రాంఅధికారి డాక్టర్ సుధీర్‌రెడ్డి, సిహెచ్ఓలు కృష్ణార్జున్‌రావు, సక్కుబాయి, ఎస్‌యుఓలు వి.శ్రీనివాస్‌రావు, వి.గోపిచంద్, హెచ్ఈ పురుషోత్తం, హెచ్ఈఓటి. శ్రీహరి, పిడిఎంఒ డాక్టర్ నవీన్‌కుమార్, సూపర్‌వైజర్లు ఇస్మాయిల్‌బేగ్, రాధాకృష్ణ, బుజ్జమ్మ, పద్మ, ఎంఎల్‌హెచ్‌పిఎస్, ఏఎన్‌ఎంలు, ఆశాలు, తదితరులున్నారు.

## గర్భస్థ శివులింగ నిర్ధారణ నిషేదిత చట్టాన్ని అమలు చేయాలి

మరిపెడ,జూలై2,(ప్రభాతవార్త



గర్భస్త శిశులింగ నిర్ధారణ నిషేదిత చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని మహిళా సాధికారిక ప్రోగ్రామ్ అధికారిణి బిందుశ్రీ అన్నారు. మంగళవారం మున్సిపాలిటి కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో గర్భస్త శిశు లింగనిర్ధారణ నిషేదిట చట్టంపై వైద్య సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి కాలంలో మహిళలకు ఎక్కడకు వెళ్లినా అన్యాయమే జరుగుతుందన్నారు. మహిళలపై అత్యాచారాలు, హత్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. ఆర్‌ఎంపి, పిఎంపిలు గర్భస్త శిశు లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇది చట్టరీత్యా నేరమన్నారు. ఈ అవగాహన సదస్సులో వైద్య సిబ్బంది శాంతకుమారి, సూపర్‌వైజర్లు మహేశ్వరి, అరుణ, రాకేష్, ఆశావర్కర్లు, ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందన

మహబూబాబాద్,జూలై2,(ప్రభాతవార్త



గత రెండు రోజుల క్రితం వార్త దినపత్రికలో వచ్చిన 'అయ్యో గాంధీకి ఇంతటి ఘోర అవమానమా' అనే కథనానికి స్పందన లభించింది. జిల్లా నడిబొడ్డున గాంధీ పార్కులో ఉన్న మహాత్ముని విగ్రహం చుట్టూ చెత్తచెదారం, మురుగు నీరు నిలిచి చూడడానికి భయంకరంగా ఉందని పత్రికలో ప్రచురించగా స్పందించిన మున్సిపాలిటి పాలక వర్గం విగ్రహం చుట్టూ ఉన్న చెత్తచెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. అంతేగాకుండా చుట్టూప్రక్కల ఉన్న మొక్కలకు నీరు నిల్వ ఉండేలా మొక్కల చుట్టూ గుంతలను ఏర్పాటు చేశారు. మున్సిపాలిటి పాలకవర్గాన్ని పలువురు అభినందించారు. దీంతో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదిగా ఉంటూ ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ సమస్యల పరిష్కారం దిశగా కృషిచేస్తున్న వార్త దినపత్రిక విలేఖరిని పలువురు అభినందించారు.

# నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

తొర్రూరు,జులై 02,ప్రభాతవార్త

నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మంగళవారం పలు డామాండ్లతో వినతి పత్రాన్ని తాసిల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు కాగు నవీన్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు మొండిచెయ్యి చూపించిననట్లుగానే కొత్తగా ఏర్పటిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పంథాలో నడుస్తూ హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తుందని ఈ మోసాలను ఎండగడుతూ తెలంగాణ యువత తరపున, నిరుద్యోగుల తరపున బిజెవైఎమ్ గత కొన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేస్తూనే ఉంది. అయినప్పటికీ ఈ నియంతృత్వ ప్రభుత్వం కనీస స్పందన లేకుండా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం



చేశారు. గ్రూప్-2, గ్రూప్-3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచి ప్రస్తత డీఎస్సీ పరీక్ష తేదీలను రద్దుచేసి నూతన తేదీలను ప్రకటించాలన్నారు. అన్ని నయామకాల్లో వమిళా అభ్యర్థులకు 33% రిజర్వేషన్ కల్పించాలని పోలీసు కానిస్టేబుల్ నియామకాల్లో అభ్యర్థులకు అన్యాయం చేస్తున్న జి.ఒ.ఎన్ఒ.46ను వెంటనే రద్దు పరిచి జాబ్ క్యాలెండర్‌ను వెటనే విడుదల చేయాలని డామాండ్ లను ప్రభుత్వం పరీశీలించి నెరవేర్చాలని లేని పక్షంలో బీజేవైఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్, బీజేవైఎం తొర్రూరు అర్బన్ ప్రధాన కార్యదర్శి నూకల నవీన్, బీజేపీ, బీజేవైఎం నాయకులు సిహెచ్. విజయ్ కుమార్, పప్పుశెట్టి సంతక్షష్, శీలం శ్రీనాథ్, నడిగడ్డ సందీప్, కుమ్మరికుంట్ల శివ, మచ్చ ఉదయ్, నాగేష్ నాయక్, కె. రాంమ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారిక అవగాహన సదస్సు

చిన్నగూడూరు,జూలై2,ప్రభాతవార్త



వందరోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమ సంకల్ప- మహిళా సాధికారిక కేంద్రంలో భాగంగా మంగళవారం మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భస్థ శిశు లింగనిర్ధారణ నిషేద చట్టంలో పనిచేసే చోట లైంగిక వేదింపులు, గృహహింస, మిషన్ శక్తి పథకం గురించి ప్రాథమిక ఆరోగ్య అధికారి ప్రవీణ్ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సాధికారిక కేంద్రం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ప్రవీణ్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, మహిళా సాధికారిక స్టాఫ్ సౌజన్య, సంధ్యరాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

### -ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్

చిన్నగూడూరు,జూలై2,ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని జయ్యారం ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ భవనానికి ఏర్పాటు చేసిన భూమిపూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కార్పోరేట్‌స్థాయి విద్య అందుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా విద్యపై దృష్టి పెట్టారన్నారు. ప్రజాప్రతినిధులు, మేధావులు అందరు ప్రభుత్వ పాఠశాలల్లో చదివినవారే అన్నారు. గత ప్రభుత్వం విద్యావ్యవస్థను తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందన్నారు. గొర్లు, బర్లు ఇస్తామంటూ పరోక్షంగా పేదలను విద్యకు దూరం చేసే కుట్ర జరిగిందన్నారు. గత పది సంవత్సరాల్లో నిరుద్యోగులు ఏం చదవాలో తెలియక అయోమయంలో పడ్డారని ఉద్యోగాలు రాకపోవడంతో గంజాయికి, మత్తు పదార్ధాలకు బానిస అయ్యారన్నారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు, డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, జెడ్పిటిసి మూల సునితమురళీధర్‌రెడ్డి, మండలపార్టీ ఉపాధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, నగేష్, బిక్కునాయక్, కిరణ్, సుధాకర్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## రైతు భరోసాపై రైతుల అభిప్రాయాల సేకరణ

నర్సంపేట,జులై 2, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి. నర్సంపేట కార్యాలయంలో మంగళవారం అత్యవసర మహాజన సభ సమావేశం అధ్యక్షులు బొబ్బాల రమణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథులుగా నర్సంపేట ఏడీఏ కీసరి నగేష్ పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి రైతు బంధు(రైతు బరోసా)పై రైతుల వద్ద సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఇన్స్పెక్టర్ మెర్గు శ్రీనివాస్, సంఘం పాలక వర్గం దామెర రవీందర్, మొరాల మోహన్‌రెడ్డి, బానోతు లక్ష్మణ్, పెసరు సాంబరాజ్యం, కోమాండ్ల రాజిరెడ్డి, దరుగురి తిరుపతి, మిట్టగడుపుల సుప్రజ, భైరి జనార్ధన్‌రెడ్డి, గుజ్జుల మాధవరెడ్డి, పాలాయి రాము, గుజ్జుల మాధవరెడ్డి, దొంగల వెంట్రామ్, సంఘం సీఈవో తడక రాజు, సిబ్బంది మధు, కిరణ్, బొంద్యాలు, సతీష్, యామిని, వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో రైతులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

**ఖానాపురంలో.....:**ప్రభుత్వం చేపడుతున్న రైతు భరోసా పథకంపై మండలంలోని రైతులందరి అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ, సహకార సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, నర్సంపేట ఏడిఎ ఇంచార్జి నగేష్, సహకార సంఘాల సీఏ విమల, ఎన్ఎఫ్ఎస్ఎం జిల్లా కన్సల్ట్ సారంగం ఆధ్వర్యంలో రైతులందరు రైతు భరోసా పథకంపై వారి వారి సూచనలు తెలియజేశారు. రైతు భరోసా పథకంను చాలా మంది రైతులు స్వాగతించారని సాగులో ఉన్న భూములకు రైతు భరోసా పథకంను అందించడమే మేలు అని కొందరు తెలుపగా మరికొందరు పది ఎకరాల్లోపు రైతులకు ఇవ్వాలని కొందరు, ఐదు ఎకరాల లోపు రైతులకు ఇవ్వాలని మరికొందరు రైతులు తెలుపగ రైతు భరోసా పథకంను పండించే రైతులకే ఇవ్వాలని మరికొందరు తెలిపారు.

**చెన్నారావుపేటలో.....:**రైతు భరోసా పథకం అమలు కోసం ప్రభుత్వం రైతుల సలహాలు సూచనలు ప్రామాణికంగా తీసుకుంటుందని జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి అన్నారు. అమీనాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అత్యవసర సమావేశం చైర్మన్ మురహరి రవి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా సహకార అధికారి మాట్లాడుతూ రైతు భరోసా పై రైతుల యొక్క సలహాలు సూచనలు తీసుకోవడమైనది. ఇట్టి సలహాలు సూచనలు ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. రైతుబంధు విషయంలో రైతుల అభిప్రాయాల సేకరణ ప్రతి ఒక్క రైతు వారి వాంగ్మూలం ఇవ్వాలని త్వరలో రైతు రుణమాఫీ జరుగుతుందని అందుకుగాను సహకార సంఘం నుండి 1404 మంది రైతులు 9కోట్ల 47 లక్షలు లక్షల రూపాయలు మాఫీపై పంపించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో నోడల్ ఆఫీసర్ కిరు నాయక్, ఏవో శశికాంత్, ఏఈఓ సంపత్, వైస్ చైర్మన్ పెండ్లి మల్లయ్య, అమీనాబాద్ ఎంపిటిసి కడరీసునీతా సాయిలు, అమీనాబాద్ మాజీ సర్పంచ్ సిద్దన రమేష్, డైరెక్టర్లు దొంతరబోయిన కొమ్మలు, ముస్కు ఐలయ్య, మాదారపు నరసయ్య, బండి మల్లయ్య, మల్లాడి వీరారెడ్డి, అనుముల రవి, భూక్య హుస్సేన్, అమ్మ రాజేష్, బండి హరీష్, సొసైటీ సీఈవో పులి రమేష్, సిబ్బంది ఎల్లయ్య, పరికి అశోక్, కుల్ల ప్రవీణ్ కుమార్, రైతుల తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## 5ఎకరాల వరకే రైతు భరోసా ఇవ్వాలి

ఇనుగుర్తి,జూలై 2,ప్రభాతవార్త



మండలంలోని చిన్నముప్పారం గ్రామ రైతు వేదికలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టుబోతున్న రైతు భరోసా సమీక్షా సమావేశాన్ని మంగళవారం పిఏసిఎస్ చైర్మెన్ గుండా వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. కాగ సమీక్షా సమావేశంలో పాల్గొన్న వారు రైతు భరోసా 5ఎకరాల వరకే ఇవ్వాలని, కొండలు, గుట్టలు, ప్లాట్లు, వ్యవసాయేత భూములకు ఇవ్వోద్దని ఏకవాఖ్య సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు శోభన్, ఎంఏఓ రవీందర్‌రెడ్డి, సహాకార రిజిస్టర్ శ్రీను, ఏఈఓ ముజాయుద్దీన్, వైస్ చైర్మెన్ బోజ్య, డైరెక్టర్లు బెల్లి నర్సయ్య, ఉగ్గ దేవేందర్, గోపగాని శేఖర్, భూక్య శేఖర్, ఆరె కమలమ్మ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జవానుకు ఇచ్చిన ఇచ్చిన భూమికి రక్షణేది

### అధికారుల తప్పిదంతో ఆఫీసుల చుట్టు తిరుగుతన్న జవాన్



ఇనుగుర్తి,జూలై 2, ప్రభాతవార్త

కార్గీల్ యుద్దంలో విరోచితంగా పోరాడి రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రశంశా పత్రాన్ని అందుకున్న జవాన్ అధికారులు చేసిన తప్పిదంతో గత రెండు సంవత్సరాలుగా కోర్టులు, కలెక్టర్, మండల రెవిన్యు ఆఫీసుల చట్టు తిరుగుతుండటం పలువురిని కలిచివేసింది. మండల కేంద్రానికి చెందిన బాదిత జవాన్ శీలం మదుసూదన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..... తాను 1989లో భారత సైన్యంలో చేరి 2019లో రిటైర్డు అయ్యామని, అప్పుడు జరిగిన పాకిస్తాన్ ఇండియా కార్గీల్ యుద్దంలో పాల్గొని నాటి రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ చేతుల మీదుగా ప్రశంశా పత్రాన్ని పొందిన వీరజవాన్‌గా నాకు 2007లో నాటి ఉమ్మడి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో కేసముద్రం మండల తహశీల్దార్ ప్రస్తుత మండల ఇనుగుర్తి మండల కేంద్రం శివారు చెట్లముప్పారం దారివైపు 292 సర్వే సెంబర్లో నలుదిక్కుల హద్దులు నిర్ణయించి ఇవ్వడం జరిగిందన్నారు. కానీ కాగితాల్లో 288సర్వే నెంబర్ అని తప్పు పడింది. దానికి ఇదే అదునుగా ధరణిలోపాలను వినియోగించుకుని 292సర్వే నెంబర్ ఇదే గ్రామానికి చెందిన కొంతమందికి పట్టా చేసిన అధికారులు ఈ భూ వివాదానికి కారకులయ్యారని అక్రమంగా పట్టా చేసుకున్న వారే నాపై తప్పుడు అరోపనలు చేయడం సమంజసం కాదన్నారు. దేశానికి ఆపదవస్తే బార్డర్లో కోట్లాడినం కానీ ఇలా దేశంలోపల జరిగే అక్రమాలను అరికట్టాల్సిన బాద్యత ప్రభుత్వంపై ఉందని, ఇప్పటికైన కలెక్టర్ స్పందించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించి న్యాయం చేయాలని కోరుకుంటున్నామన్నారు.

## వాగ్దానాలను నెరవేర్చడంలో పాలకులు విఫలం

దుగ్గొండి, జులై 2, ప్రభాతవార్త

ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు విఫలం అయ్యారని బిజెవైఎం మండల శాఖ అధ్యక్షులు ఈర సందీప్ అన్నారు. మండల కేంద్రం తహసీల్దార్ రవిచంద్రారెడ్డికి మంగళవారం బిజెవైఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. గత పాలకులు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇంటికో ఉద్యోగం వస్తుంది అనుకుంటే ఏ ఒక్కరికి కూడా ఇవ్వలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి నేటి వరకు నియామకాల విషయంలో నిరుద్యోగులను మోసానికి గురి చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చేయి చూపించినట్లుగానే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మాయమాటలతో మోసం చేస్తుందన్నారు. గ్రూప్-2 నోటిఫికేషన్‌లో అదనంగా పోస్టులను పెంచాలన్నారు. 25వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలన్నారు. ప్రస్తుత డీఎస్సిని పరీక్ష తేదిలను పోస్టుపోన్ చేసి నూతన తేదిలను ప్రకటించాలన్నారు. అన్ని నియామకాల్లో మహిళా అభ్యర్థులకు 33 శాతం రిజర్వేషన్ కేటాయించాలన్నారు. యాదగిరి నవీన్, ఎడ్ల శషిధర్‌రెడ్డి, బత్తుల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో ప్రజాప్రతినిధుల, అధికారుల భాగస్వామ్యం మరువలేనిది

## -జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి



*భువనగిరి ప్రభాతవార్త:*

జిల్లా అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, అధికారుల భాగస్వామ్యం మరువలేనిదని జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు, మండల పరిషత్ అధ్యక్షులు ఐదేళ్ల పదవీ కాలం ముగింపు సందర్భంగా మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్మన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో శాసనమండలి సభ్యులు సిహెచ్.నవీన్‌కుమార్(తీన్మార్ మల్లన్న), జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి, సమస్యల పట్ల ప్రజాప్రతినిధులు, అధికారుల భాగస్వామ్యంతో విశేష కృషి చేశారని, జిల్లా అభివృద్ధిలో అందరి సహకారం మరువలేనిదన్నారు. శాసనమండలి సభ్యులు సిహెచ్.నవీన్ కుమార్(తీన్మార్ మల్లన్న) మాట్లాడుతూ.. బల్వంతరాయ్ మెహతా కమిటీ వలన స్థానిక సంస్థలు ఏర్పడి గ్రామాల అభివృద్ధికి తోడ్పడ్డాయని, గ్రామ సర్పంచుకు ప్రభుత్వానికి అనుసంధాన వ్యవస్థలని అన్నారు. ప్రజల అభిమానం పొందితే తిరిగి ఎన్నిక కావచ్చునని, రైట్ టూ రీకాల్ భవిష్యత్ తరాలకు అవసరమన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే మాట్లాడుతూ.. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా గ్రామాలను బలోపేతం చేయడానికి మూడు అంచెల పంచాయితీరాజ్ వ్యవస్థ ఏర్పడిందని, గత ఐదు సంవత్సరాల కాలంలో గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు బాగా కృషిచేసినందుకు అభినందనలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎన్.శోభారాణి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బికూ నాయక్, జడ్పీటీసీలు, ఎంపీపీలు, కోఆప్షన్ మెంబర్లను సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్, ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్, జడ్పీటీసీ డాక్టర్ కే.నగేష్, గోల్కొండ లక్ష్మీరాములు, తండ మంగమ్మ, కే.నరేంద్ర గుప్తాతో పాటు జిల్లా పరిధిలోని ఎంపీపీలు, జడ్పీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేత



*ఆలేరు ప్రభాతవార్త:*

ఆలేరు మండలం కేంద్రంలో భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. అనంతరం తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో తీవ్రమైన నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, అలాగే గ్రూప్ వన్ విషంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని ప్రకారం 1:100 ప్రకారం మెయిన్ ఎగ్జామ్‌కి అభ్యర్థులను అర్హత పెంచాలని, అలాగే గ్రూప్ 2,3 పోస్టులను పెంచి నోటిఫికేషన్ ఎయ్యాలి, అలాగే ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ పరీక్షల తేదీలను వాయిదా వేసి మెగా డేసి ప్రకటించాలని, మహిళా అభ్యర్థులకు 33 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని, వెంటనే జాబ్ క్యాలెండర్లను విడుదల చేయాలని బీజేవైఎం డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్, ఉపాధ్యక్షులు కంతుల శంకర్, టౌన్ అధ్యక్షులు భోగి శివ, జిల్లా అధికార ప్రతినిధి తేరాల శంకర్, బీజేపీ నాయకులు, టౌన్ అధ్యక్షులు నందగంగేష్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి కమిటీ కృష్ణ, బీజేపీ టౌన్ సెక్రెటరీ కళ్లెం రాజు, వడ్డేమాన్ నరేందర్, ద్వారపు రమణ, శక్తి కేంద్రం ఇంఛార్జ్ అధ్యక్షులు వడ్డమాని కిషన్, బూత్ అధ్యక్షులు సదానందం తదితరులు పాల్గొన్నారు.

# టీయుడబ్ల్యూజే(ఐజేయు) భువనగికి కమిటీ సమావేశం

*భువనగిరి ప్రభాతవార్త:*



టీయుడబ్ల్యూజే(ఐజేయు) భువనగిరి కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యంబ నర్సింహులు, పోతంశెట్టి కరుణాకర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు భువనగిరి మల్లేశం మాట్లాడుతూ.. జూన్ 19,20వ తేదీలలో ఖమ్మంలో జరిగిన యూనియన్ మూడవ రాష్ట్ర మహాసభల విశేషాలను వివరించారు. జర్నలిస్టుల వృత్తి నైపుణ్యం పెంపొందించేందుకు జిల్లా స్థాయి శిక్షణ తరగతులు, జర్నలిస్టులు, వారి కుటుంబాల ఆరోగ్యం కోసం జిల్లాస్థాయి వైద్య శిబిరం నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం ప్రెస్ అకాడమీ చైర్మన్, ఐజేయు జాతీయ అధ్యక్షుడు కే.శ్రీనివాస్ రెడ్డి, యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కె.విరాహత్ అలీ, కే.రామనారాయణలతో చర్చించి తేదీలు ఖరారు చేయడం జరుగుతుందన్నారు.

**-తీర్మానాలు**

అర్హులైన జర్నలిస్టులకు యూనియన్ సభ్యత్వం ఇవ్వాలని, జర్నలిస్టుల సమస్యలపై పోరాడాలని, యూనియన్ బలోపేతం కోసం సమిష్టిగా కృషి చేయాలని తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు నూతనంగా యూనియన్ సభ్యత్వం స్వీకరించారు. భువనగిరి కేంద్రంగా పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ భువనగిరి పట్టణ కమిటీలను వేరువేరుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు శ్రీనివాస్, కే.సోమయ్య, ఎండి.ఇబ్రహీం, కే.మల్లేశం, జిల్లా కమిటీ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

**-ప్రింట్ మీడియా కమిటీ**

అధ్యక్షుడు మడికొండ మల్లేశం, ఉపాధ్యక్షులు కందుల శ్రీనివాస్, అజీజ్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి ఎండి.జమాల్, కోశాధికారి జి.శ్రీధర్, సహాయ కార్యదర్శులు గుర్రాల శివ నాగేందర్, చింతపండు రాజు, ఎండి.సుజాహిత్ ఎన్నికయ్యారు.

# నిర్లక్ష్యం వహిస్తున్న ఆలేరు మున్సిపల్ కమిషనర్

*ఆలేరు ప్రభాతవార్త:*

గత వారం పది రోజుల నుండి వర్షాలు కురుస్తున్న ఆలేరు మున్సిపల్ పరిధిలో పలు వార్డులలో డ్రైనేజీలలో దోమలు చేరి డెంగ్యూ, మలేరియా టైఫాయిడ్, మెదడు వాపు, సైన్సు తదితర వ్యాధుల నుండి పట్టణ ప్రజలు సజనల్ రోగాలను పడే ప్రమాదం ఉందని ఆలేరు మున్సిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్‌లు ఆరోపించారు. మంగళవారం ఓ ప్రకటన ద్వారా ఈ సందర్భంగా తెలుపుతూ స్థానిక మున్సిపల్ కమిషనర్ లక్ష్మికి గత నాలుగు నెలల నుండి పలు సార్లు చెప్పిన పాటించుకోకుండా మున్సిపల్ పరిధిలో ఎక్కడ కూడా బ్లీచింగ్ కానీ ఫినాయిల్ కానీ చల్ల కుండా చోద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. ఆలేరు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## బీరప్పగడ్డలో తాళంవేసి ఉన్న ఇంటిలో చోరీ

### -బంగారం, వెండి, నగదు అపహరణ

*జనగామ టౌన్, జూలై 2 ప్రభాతవార్త :*

తాళంవేసి ఉన్న ఇంటిలో గుర్తుతెలియని దుండగులు చోరీ చేసిన సంఘటన జనగామ జిల్లాకేంద్రంలోని బీరప్పగడ్డలో సోమవారం రాత్రి నెలకొంది. సంఘటనకు సంబంధించి బాధితురాలు ప్రేమలత తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ పట్టణంలోని బీరప్పగడ్డ ప్రాంతంలోని గుడి వెనుకాల నివాసం ఉంటున్న గుంటి ప్రేమలత తన ఆరోగ్యరిత్యా హైదరాబాద్‌కు ఆస్పత్రికి వెళ్లడం జరిగిందని, ఇది గమనించిన దుండగులు రాత్రి ఒంటిగంట ప్రాంతంలో తాళంవేసి ఉన్న ఇంట్లోకి చొరబడి ఇంట్లో ఉన్న 11తులాలపావు బంగారం, 15వేల నగదు, 20తులాల వెండి ఎత్తుకెళ్లినట్లు బాధితురాలు ప్రేమలత తెలిపింది. ఈవిషయమై బాధితురాలు ఫిర్యాదు మేరకు ఎస్ఐ భరత్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# బస్సు సౌకర్యం కల్పించాలని సీపీఎం పోరుబాట

*గుండాల ప్రభాతవార్త:*

నూనెగూడెం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని సీపీఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నూనెగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు సీపీఎం పార్టీ జిల్లా కమిటీ పిలుపుమేరకు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మద్దెపురం రాజు మాట్లాడుతూ.. ఇట్టి విషయాన్ని అనేకసార్లు ఆర్టీసీ యాదగిరిగుట్ట డిపో మేనేజర్ దృష్టికి తీసుకుపోయినప్పటికీ ప్రయోజనం లేకపోయిందని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య వెంటనే జోక్యం చేసుకొని నూనెగూడెం నుండి ఉప్పల్ వరకు రోజుకు రెండు ట్రిప్పులు బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనియెడల గ్రామంలోని యువకులను, మహిళలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాట కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తూనం సైదులు, నర్సయ్య, అనసూర్య, తొట్ల రమేష్, అండెం యాదిరెడ్డి, అంజిరెడ్డి, మచ్చ రామచంద్రయ్య, రాంరెడ్డి, నాగరాజు, యాదగిరి పాల్గొన్నారు.

# బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని జుబ్లీ హిల్స్ పెద్దమ్మకు పూజలు

*ఆలేరు ప్రభాతవార్త:*

ప్రజల హృదయాలను గెలిచి ఆలేరు నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీతో గెలిచిన ఎంఎల్ఏ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని యువజన నాయకులు గుర్లెన శివాజీ అన్నారు. మంగళవారం జుబ్లీ హిల్స్ పెద్దమ్మ తల్లికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీసీ నాయకులు ప్రజాసేవ కొరకు ఎంఎల్ఏగా గెలిచిన బీర్లకు మంత్రి పదవి రావాలని పెద్దమ్మ తల్లికి పూజలు నిర్వహించామని చెప్పారు.. ఈ కార్యక్రమంలో శరత్, శివాజీ, శివారెడ్డి తదితరులు ఉన్నారు.

# సేద్యం చేసే భూములకే రైతు భరోసా నిధులు కేటాయించాలి

*గుండాల ప్రభాతవార్త:*

సేద్యం చేసిన 10 ఎకరాలలోపు భూములు కలిగిన రైతులకే రైతు భరోసా నిధులను జమ చేయాలని మెజార్టీ రైతులు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మంగళవారం గుండాల సింగిల్ విండో ఆవరణలో సంఘం అధ్యక్షులు లింగాల బిక్షం గౌడ్ అధ్యక్షతన ప్రత్యేక మహాజన సభ సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా(రైతుబంధు) పథకంపై రైతుల సలహాలు, సూచనలు అభిప్రాయాలు సేకరణ గురించి మహాసభ నిర్వహించారు. గత ప్రభుత్వం భూములు ఉన్న రైతులందరికీ రైతు బంధు పథకం వర్తింపజేసిందన్నారు. సంఘం అధ్యక్షులు లింగాల బిక్షం గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పండిన ప్రతి గింజకు మద్దతు ధర ఎలా వర్తిస్తుందో, దున్నిన ప్రతి ఎకరానికి, సాగు చేస్తున్న భూములకు రైతు భరోసా(రైతుబంధు) వర్తింపజేయాలని కోరారు. ఈ ప్రత్యేక మహాజన సభ సమావేశంలో జిల్లా సహకార అధికారి నాగమణి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పురుగుల యాదలక్ష్మి, పాలకవర్గ సభ్యులు ఎగమాటి విద్యాసాగర్ రెడ్డి, బండారి శ్రీనివాస్, మండది రామకృష్ణారెడ్డి, అంగిడి బక్కయ్య, పొన్నగాని అంజయ్య గోల్కొండ సువర్ణ, పాలడుగు చిన్న ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలలను సందర్శించిన జిల్లా కలెక్టర్

*కాళేశ్వరం, జూలై 2, ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండలంలో కలెక్టర్ రాహుల్ శర్మ విస్తృత పర్యటనలో భాగంగా మెట్‌పల్లి కాళేశ్వరంలోని మండల పరిషత్ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో చేపట్టిన మరమ్మతు పనులను కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి చిన్నపిల్లలతో ముచ్చటించారు. అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు అందించే అంగన్వాడి పోషక పదార్థాలు పరిశీలించి బాలామృతం ప్యాకెట్ ను బాలింత మహిళకు కలెక్టర్ స్వయంగా అందించారు.

**-కుంట్లం రోడ్ పరిశీలన**

మద్దులపల్లి క్రాస్ నుండి కుంట్లం గ్రామానికి వెళ్లే మట్టి రోడ్డును ఆర్ అండ్ బి పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. 6 కిలోమీటర్ల



మేర పాడైపోయిన మట్టి రోడ్ పరిశీలించి అట్టి రోడ్ నిర్మాణానికి అయ్యే అంచనా వ్యయాన్ని సంబంధిత పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రహలాద్ రాథోడ్, ఎంపీడీఓ చంద్రశేఖర్, పంచాయతీ రాజ్ ఈఈ దిలీప్, డిఈ సాయిలు, ఏఈ రవీందర్, మహాదేవపూర్ సీడీపిఓ రాధిక, ఎంపిపి రాణిభాయ్ పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి

**10 రోజుల్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలి**

**పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి**

**ములుగు జిల్లా పరిపాలనాధికారి దివాకర టి.ఎస్**

*ములుగు, జూలై 2, ప్రభాతవార్త :*

ములుగు జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. జిల్లా కలెక్టర్ తన చాంబర్‌లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన మౌళిక సదుపాయాల అభివృద్ధి పనుల పురోగతిపై మండలాల వారీగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ 244 ఎంపిక చేసిన అమ్మ ఆదర్శ పాఠశాలల్లో 231 పాఠశాలల్లో పనులు పూర్తి అయ్యాయని, మిగిలిన 9 ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతంగా 10 రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు మంజూరు చేసిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తే వెంటనే బిల్లులు చెల్లింపు చేయడం జరుగుతుందని అన్నారు. జూలై 10 నాటికి ప్రతి ప్రభుత్వ పాఠశాల సంపూర్ణంగా సన్నద్ధం



కావాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను సంబంధిత అధికారులు పరిశీలించి ధృవీకరించాలని తెలిపారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యత అంశంలో ఎక్కడా రాజీ పడవద్దని అన్నారు. పనుల ప్రారంభంలోనే సరిపడ నిధులకు ప్రతిపాదనలు సమర్పించాలని పనులు ప్రారంభించిన తదుపరి నిధులు సరిపోవడం లేదని, అదనపు నిధులు కావాలని అనడం సరైంది కాదనని ఆయన పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని, పంచాయతీ రాజ్ ఈఈ అజయ్ కుమార్, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ వీరభద్రం, డిఈ ఎడుద్యుకేషన్ అరుణ్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టుతో మహబూబాబాద్ సస్యశ్యామలం అవుతుంది

**మొదటి పేజి తరువాత**



సీతారామ ప్రాజెక్టు పనులు త్వరితగతిన పూర్తి అయితే మహబూబాబాద్ జిల్లా సస్యశ్యామలం అవుతుందని రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లాలోని డోర్నకల్ మండలం తొడేళ్లగూడెం వద్ద ప్రాజెక్టు పనులను ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు పూర్తిచేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టకపోవడం వలన సాగునీటి సరఫరా జరిగే పరిస్థితి లేదన్నారు. ఆగస్టు వరకు ఖమ్మం జిల్లాలో రెండు మైనర్ ప్రాజెక్టులకు గోదావరి నీటిని తరలించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రైతంగానికి సాగునీరు ఇవ్వాలనే లక్ష్యంతో పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆగస్టు 15లోపు నాగార్జునసాగర్ ఆయకట్టులో సుమారు ఒక లక్షా అయిదువేల ఎకరాలకు మీడియం ప్రాజెక్టులైన వైరా, లంకసాగర్ రెండు ప్రాజెక్టుల పరిధిలో ఆయకట్టు చెరువులను కూడా లింక్ కెనాల్‌ను అను సందానం చేసి రైతులకు రెండు పంటలకు సాగునీరు అందించేందుకు కృషిచేస్తు న్నామన్నారు. అదేవిధంగా వచ్చే ఆగస్టు 15లోపు రైతులకు రూ.2లక్షల రుణమాఫి చేస్తామన్నారు. ఈ ప్రభుత్వంలో విద్య,వైద్యానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. ప్రభుత్వం వచ్చి 90రోజుల్లోనే సుమారు 30వేల ఉద్యో గాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అన్నివర్గాలకు పెద్దపీట వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్, ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్, కాంగ్రెస్ నాయకులు నూకల నరేష్‌రెడ్డి, రెవెన్యూ అధనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డివో అలివేలు, డిఎస్పి తిరుపతిరావు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## ప్రభుత్వం గుర్తించిన యూనిట్స్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

బ్యాంకులు నిరుపేదలకు అందించే రుణాలు ప్రభుత్వం గుర్తించిన యూనిట్స్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తూ నిర్దేశించిన ప్రగతి సాధించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా కోరారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా లీడ్‌బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా సమన్వయ సమావేశంతోపాటు జిల్లాస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించి 2024-25సంబంధించిన 4155.88జిల్లా వార్షిక రణ ప్రణాళికను కలెక్టర్‌చే ఆవిష్కరింపచేశారు. ఈసందర్భంగా బ్యాంక్ అధికారులు 2023-24 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన రుణ ప్రణాళికపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా లక్ష్యాలు సాధింపులను బ్యాంక్ అధికారులు సమగ్రంగా వివరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక రుణ ప్రగతి లక్ష్యాలను సాధించేందుకు తగిన వనరులు ఉన్నట్లు పేర్కొంటూ నిరుపేద ఆర్థిక రుణ ప్రగతికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం గుర్తించిన యూ నిట్స్ లక్ష్యాల సాధింపుకు కృషి చేయాలన్నారు. గత వార్షిక రుణ ప్రణా ళికలో 3102,76కోట్లు కాగా అందులో 2979.83కోట్లు మంజూరు చేసి 96.04% సాధించామన్నారు. నాబార్డు ఆధ్వరనయంలో ఆక్వా కల్చర్ చేప ట్టడం జరిగిందని, అధికారులు, లబ్ధిదారులను గుర్తించాలని, తక్కువ ఖర్చు తో చేపల పెంపకం లాభదాయకంగా ఉంటుందన్నారు. 6990మైక్రో రుణాలు, 6వేల పాడి పరిశ్రమ యూనిట్లతోపాటు 1200పౌల్ట్రీ యూనిట్లు కూడా మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. మహిళా శక్తి సంఘా లను జిల్లా అధికారులతో బ్యాంకు అధికారులు కలిసి గ్రామ



పంచాయతీ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేయాలని, ఆసక్తి ఉన్నవారిని ప్రోత్స హిస్తూ శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశాలో నాబార్డు ఏజీఎం చంద్రశేఖర్, రిజార్వు బ్యాంక్ మేనేజర్ పల్లవి, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ మొగులప్ప, జిల్లా లీడ్‌బ్యాంక్ మేనేజర్ శ్రీధర్, జిల్లా పరిశ్రమల అధికారి రమేష్, పశుసంవర్ధక శాఖ అధికారి మనోహర్, ఇతర అధికారులు, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

## గోదావరి వరదలపట్ల అప్రమత్తంగా ఉండాలి

**ములుగు జిల్లా కలెక్టర్ ధివాకర టి.ఎస్**

*ప్రభాతవార్త కన్నాయిగూడెం జూలై2*



మంగళవారం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.స్ కన్నాయి గూడెం మండలంలో పర్య టించారు. వనమహోత్సం కార్యక్ర మంలోభాగంగా మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయం అవ రణలో కలెక్టర్ దివాకర టి.ఎస్ మొక్కను నాటి నీళ్లు పోసారు.అనంతరం కలెక్టర్ మండల విధ్యావనరుల కేంద్రంలో మండల అధికారులతో సమావేశం నిర్వహించి మండలంలోని సమస్యలను అడిగితెలుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వర్షాలంలో ఎక్కువ మొక్కలనునాటి వనమహోత్సవం కార్యక్రమంను విజయవంతం చెయ్యాలని అధికారులకు సూచించారు.మేడిగడ్డ,అన్నారం బ్యారేజిలలో గోదావరినది వరద నీరును నిల్వచేసే అవకాశం లేనందున గోదావరి వరద ప్రభావం తుపాకులగూడెం సమ్మక్కసాగర్ బ్యారేజ్ పైవరద ప్రభావం ఉంటుందని అన్నారు.మండల అధికారులు అందుబాటులో ఉంటు గోదావరినది వరద ఉధృతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండలని,ఇరిగేషన్ అధికారులు ఎప్పటికప్పుడు గోదావరి వరద సమాచారం అందించాని అదేశించారు.గోదావరి ముంపు ప్రాంతల్లోని ప్రజలను పునరా వాస కేంద్రలకు తరలించెందుకు మౌళిక వసతులు ఎర్పాటు చేయ్యాలని అన్నారు.ఎలాంటి ప్రాణహాని లేకుండ చర్యలు చేపట్టాలని అన్నారు. వాగులు వంకలవద్ద హెచ్చరిక బోర్డలను ఏర్పాటుచేయ్యాలని అధికారులకు సూచించారు. వరదలు సంభవిస్తే వృద్దులను,గర్బిణిస్రీలను పునరా వాసకేంద్రలకు తరలించుటకు వైద్యుఅధికారులకు,ఐసిడిఎస్ అధికారులకు ఆదేశాలు జారిచేసామని అన్నారు.అంగన్‌వాడి కేంద్రల్లో ఎంతమంది విధ్యా ర్థులు హజరవుతున్నారు,ఎంతమందికి పౌష్టిక ఆహారం అందిస్తూన్నారనే వివరాలు నమోదుచేయ్యాలనిఅన్నారు.త్వరలో అంగన్‌వాడి విద్యార్థులకు ఏకరూప దుస్తువులు అందిస్తామని తెలిపారు.అలాగే కన్నాయిగూడెం మండలం లోకి పంజాజ్ నేషనల్ బ్యాంక్‌ను ఎర్పాటు చేయాలని బ్యాంక్ మేనేజర్‌కు సూచించారు.అలాగే మండలంలోని అధికారులు, ప్రజాప్రతి నిధులు సమన్వయంతో పనిచెయ్యాలని మండల సమస్యలను తమ దృష్టికి తీసుకు రావలని సూచించారు.అదేవిదంగా ముప్పనపల్లి గ్రామం లోని కోత్త కస్తూర్బిగాంధి భాలికలవిద్యాలయం భవనం నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు.అలాగే కోత్తూరు.బంగానుపల్లి గ్రామంల్లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ దివాకర టి.ఎస్ సంద ర్శిచారు. విద్యా ర్థులకు పాఠ్యపుస్తకాలు,ఏకరూప దుస్తువులు,నాణ్యతతో కూడిన మద్యాహ్న బోజనం గురించి ఉపాద్యాయులను,అధికారులను అడిగి తేల్చుకున్నారు ఈకర్యాక్రమంలో ఎంపిడిఓ అనిత,తహసిల్ధార్ సలీమ్,అర్ గణేశ్, ఎంపిపి జనగం సమ్మక్క,కాంగ్రేస్‌పార్టి మండల అధ్యక్ష్యుడు, కోఅప్షన్ సభ్యుడు ఎండి అప్షర్‌పాష,సిడిపిఓ హేమలత,మండల అధి కారులు, తదితరులు పాల్గోన్నారు.

## విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

*నర్సంపేట, జులై 2, ప్రభాతవార్త*

విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి నాయకులు అన్నారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టి చేతివృత్తులు చేసుకునే వారికీ ఉపయోగంగా ఉండే విధంగా 18బీసీ కులాలు ఈ స్కీమ్‌లో అర్హులుగా చేర్చడం జరిగింది.వారినీ 15 రోజుల శిక్షణ ఇచ్చి శిక్షణలో రోజుకి 500 చొప్పున ఇవ్వడం జరుగుతుంది.మరియు వారి వృత్తికీ సంబంధించిన కిట్టు 15వేలు విలువ కలిగినది ఫ్రీగా ఇవ్వడం జరుగుతుందని మంగళవారం 13వ వార్డులో ఉన్న ప్రజలకు బిజెపి నాయకులు వివరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బాల్నే జగన్, సామల ప్రవీణ్, దామెర ఆకాష్, కనుక గణేష్ తదితరులు పాల్గొన్నారు.